# ప్రజలు సమస్యలుపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి

**వర్షాభావ పరిస్థితులపై అధికారులతో ఎమ్మెల్యే కందికుంట సమీక్ష**



**తనకళ్ళు,సెప్టెంబర్18 మనంన్యూస్:** ఎల్‌నినో ప్రభావం కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొని రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, తాగునీరు, సాగునీటి సమస్యలపై తనకల్లు మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులతో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సమీక్ష సమావేశం

మిగతా 2లో

మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
శనివారం - 19 - సెప్టెంబర్ - 2026 : పేజీలు 12

# సాగునీటి గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదు

✦ విజన్‌తో పనిచేస్తున్న సీఎం చంద్రబాబు ✦ 10,11వ వార్డుల్లో మంత్రి సవిత పర్యటన ✦ రు.20 కోట్లతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శ్రీకారం



*అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్‌తో రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని 10, 11వ వార్డుల్లో మంత్రి సవిత శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా వార్డుల్లోని ప్రజలను నేరుగా కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.*



**పెనుకొండ సెప్టెంబర్ 18 మనంన్యూస్ :** స్థానికుల సమస్యలను మంత్రి స్వయంగా విని వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజలు తమ వార్డుల్లో నెలకొన్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారిసమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.20 కోట్లు: పెనుకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సవిత తెలిపారు. 10, 11వ వార్డుల్లో ఇప్పటికే సుమారు రూ.40 లక్షల విలువైన అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మరో రూ.60 లక్షలతో వివిధ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. మొత్తంగా మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.20 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు.రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం తదితర మౌలిక వసతుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అనంతరం గ్రామకంఠంలో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ఇంటి పొజిషన్ పత్రాలను వారి ఇళ్ల వద్దే మంత్రి సవిత అందజేశారు.సాగునీటిపై జగన్ వ్యాఖ్యలకు మంత్రి సవిత కౌంటర్: ఇటీవల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాగునీటి ప్రాజెక్టులపై చేసిన వ్యాఖ్యలను మంత్రి సవిత తప్పుబట్టారు. సాగునీటి గురించి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. రైతులకు సాగునీరు



మిగతా 2లో

# మైనారిటీల సంక్షేమం,అభివృద్ధి కోసం కృషి చేస్తాం



**అనంతపురం, సెప్టెంబర్ 18 మనంన్యూస్‌బ్యూరో :** తమప్రభుత్వం మైనారిటీల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తోందని, ప్రభు త్వంఅందిస్తున్న సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయిలో ఉన్న సామాన్యుడికి కూడా సమర్థవంతంగా చేరేలా జిల్లాఅధికార యంత్రాంగం బల ంగాపని చేయాలని ఏపీ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్ సూచించారు.శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం జిల్లాలో మైనారిటీల ప్రయోజనం కోసం చేపట్టినసేవలలో రిజర్వేషన్ల అమలు, అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్‌తో కలిసి ఆయా శాఖల జిల్లా అధికారులతో శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్, సమీక్ష సమావేశం నిర్వ హించగా, సమావేశంలో కమిటీ సభ్యులు దగ్గుపాటివెంకటేశ్వర ప్రసాద్, కాంట్రాక్టర్ ఇసాక్ బాషా, సుందరపు విజయ్ కుమార్, వక్ఫ్ బోర్డ్ సిఈఓ ఖాజీ యాకుబ్ భాష, కమిటీ సెక్షన్ ఆఫీసర్ ఏ.వెంకటేశ్వర్లు, కమిటీ అసిస్టెంట్ సెక్రటరీ ఎం.ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసనసభ మైనారిటీల సంక్షేమకమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం చేపడుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు, ఫలాలు వారి జనాభా ప్రాతిపదికన, నిబంధనలకు అనుగుణంగాగ్రౌండ్‌లెవెల్‌లో అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయా లేదా అనే అంశాలను పరిశీలించడమేఈ కమిటీ ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. వికసిత్ భారత్,స్వర్ణాంధ్ర అనే ఉన్నతమైన

మిగతా 2లో

- సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయిలో ఉన్న సామాన్యుడికి కూడా సమర్థవంతంగా చేరేలా జిల్లా అధికార యంత్రాంగం బలంగా పనిచేయాలి
- ఏపీ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్
- అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మైనారిటీలకి ప్రత్యేకంగా ఒక డిగ్రీ కాలేజ్, ఒక ఇంటర్మీడియట్ కాలేజ్ నిర్మించాలి
- కమిటీ సభ్యులు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- జిల్లాలో మైనారిటీల సంక్షేమం,విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

# నిమజ్జన వేళ విషాద ఛాయలు...!

- వేడుకగా మొదలైన ఊరేగింపు.. క్షణాల్లో కన్నీటి విషాదం
- చిన్నారి వర్షిత మృతి.. మరో ఏడుగురికి తీవ్ర గాయాలు
- బిడ్డను కోల్పోయిన తల్లిదండ్రుల రోదనలు.. ఆసుపత్రిలో విషాద వాతావరణం
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారుల సూచన
- ముందే హెచ్చరించిన మనం న్యూస్





**ధర్మవరం, సెప్టెంబరు 18,మనంన్యూస్ :** వినాయక నిమజ్జనం.. భక్తి, ఆనందోత్సాహాలతో సాగుతున్న వేడుక. కుంకుమలు చల్లుకుంటూ.. వాయిద్యాల మోతల మధ్య గణనాథుడిని ఘనంగా ఊరేగిస్తున్నారు. అంతలోనే జరిగిన ప్రమాదం ఆ ఆనందాన్ని ఆవిరి చేసి.. ఓ కుటుంబానికితీరనిశోకాన్ని మిగిల్చింది. అప్పటివరకు సందడిగా ఉన్నవీధులుఒక్కసారిగా ఆర్తనాదాలతో నిండిపో యాయి. ధర్మవరం పట్టణంలోని కదిరి గేటు వద్ద వినాయక నిమజ్జనానికి వెళ్తున్న సమయంలో ట్రాక్టర్ ముందుగా వెళ్తున్న ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అశోక్ కుమార్, లక్ష్మీదేవి దంపతుల తొమ్మిదేళ్ల కుమార్తె వర్షిత మృతిచెందింది.మరోఏడుగురుతీవ్రంగా గాయపడ్డారు.

ఆ నవ్వులు ఇక వినిపించవు..పండుగ కోసం ఆనందంగా బయటకు వచ్చిన చిన్నారి వర్షిత.. తిరిగి ఇంటికి రాకపోవడం ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. తమ బిడ్డను కోల్పోయిన తల్లిదండ్రుల రోదనలు అక్కడున్న వారిని కలచివేశాయి. కొద్దిసేపటి క్రితం వరకు పండుగ సందడిలో ఉన్న కుటుంబం.. క్షణాల్లోనే విషాదంలో మునిగిపోయింది.చిన్నారి మృత దేహం వద్ద తల్లిదండ్రులు, బంధువుల కన్నీరుమున్నీరైన దృశ్యాలు హృదయ విదారకంగా మారాయి. పండుగ వేళ తమ బిడ్డను కోల్పోయిన ఆ కుటుంబానికి ఎదురైన వేదనను మాటల్లో చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఆసు పత్రిలో కన్నీటి దృశ్యాలు... ప్రమాదంలో బిందుప్రియ తీవ్రంగా గాయపడింది. ఆమె కాళ్లు, చేతులకు గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. మరో ఏడుగురు క్షతగాత్రులు కూడా వైద్య సేవలు పొందుతున్నారు. తమ ఆత్మీయులు క్షేమంగా తిరిగి వస్తారని

మిగతా 2లో

# మైనారిటీల సంక్షేమం,అభివృద్ధి కోసం కృషి చేస్తాం

ఆలోచనలతో ప్రభుత్వం పని చేస్తున్న తరుణంలో, కేవలం ఒక రంగానికో లేదా ఒక వర్గానికో పరిమితం కాకుండా అన్ని సామాజిక వర్గాలు సమానంగా అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు. అందుకోసం బలమైన బ్యాక్-ఎండ్ మెకానిజం, సరైన అప్‌లిఫ్ట్‌మెంట్ అవసరమనే ఆలోచనతో కమిటీ నిరంతరం కృషి చేస్తోందన్నారు. అనంతపురం జిల్లాలో మైనారిటీలు, ముఖ్యంగా ముస్లిం కమ్యూనిటీ జనాభా ఎక్కువగా ఉందని, ఇటువంటి ప్రాంతాల్లో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు గ్రౌండ్ లెవెల్‌లో ఉన్న సామాన్యుడికి కూడా సమర్థవంతంగా చేరేలా జిల్లా యంత్రాంగం, అధికార యంత్రాంగం బలంగా పనిచేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన జిల్లా కలెక్టర్ గారు, ఇతర అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైజింగ్ రాయలసీమలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. గతంలో సచార్ కమిషన్, రంగనాథ్ మిశ్రా కమిషన్ నివేదికల ప్రకారం ముస్లిం మైనారిటీలు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారని స్పష్టమైందని, సమాజంలో మార్పు విద్య ద్వారానే సాధ్యమవుతుంది కాబట్టి విద్య, విద్యా సంబంధిత మౌలిక వసతులు, స్కిల్ డెవలప్‌మెంట్, మహిళా సాధికారత మరియు మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించడంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, వాటి ద్వారా ఆదాయ వనరుల పెంపు, మసీదుల ఇమామ్‌లు-మౌజమ్‌ల గౌరవ వేతనం వంటి వివిధ కీలక అంశాలపై గత రెండు రోజులుగా కమిటీ నివేదికలను సమీక్షించిందన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ పరిధిలోని కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా, పూర్తిస్థాయిలో ప్రజల్లోకి వెళ్లాల్సిన అవసరం ఉందని భావిస్తున్నా మన్నారు. రాబోయే 6 నుండి 8 నెలల కాలంలో ఒక లక్ష్యంతో కూడిన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసుకుని, అనంతపురం జిల్లాలో మైనారిటీల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దిశగా ప్రజాప్రతి నిధులు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు మరియు జిల్లా యంత్రాంగం సహకారంతో అనంతపురం జిల్లాను మైనారిటీ సంక్షేమ చర్యలలో ఒక మోడల్ సెంటర్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామన్నారు. మైనారిటీల కోసం ప్రత్యేక స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, ఇందుకు ప్రణాళిక రూపొందించాలన్నారు. మహిళలకు మిషన్ ట్రైనింగ్, మగ్గం వర్క్స్, కుకింగ్, స్టోర్స్, కార్యక్రమాలుపై శిక్షణలు చేపట్టాలని, దాని ద్వారా వారికి సాధికారత వస్తుందన్నారు. మైనార్టీ సంక్షేమ శాఖ, ఎస్.హెచ్.జి గ్రూపులను ఇందులో భాగస్వామ్యం చేయాలని, ప్రతి నెల 250 మందికి శిక్షణ ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను మైనారిటీలకు చేరువ చేయాలన్నారు. మైనారిటీ మహిళలకు నైపుణ్యాలు నేర్పించాక వారిలో పారిశ్రామికవేత్తలను తయారుచేసేలా బ్యాంక్ లింకేజీ పాలసీలతో వారికి సహాయం చేయాలన్నారు. జిల్లాలో 784 మైనార్టీ ఎస్.హెచ్.జి గ్రూపులు ఉండగా, 10 నుంచి 20 గ్రూపులకు ట్రైనింగ్ ఇచ్చి వారికి రుణాలు ఇచ్చేలా చూడాలన్నారు. వక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో జిల్లాలో 2,172 ఎకరాల భూములు ఉండగా, అందులో 145 ఎకరాల వరకు ఆక్రమణలు ఉండగా, భూముల ఆక్రమణలను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు మున్సిపల్ కమిషనర్ నుంచి సహకారం అందించాలన్నారు. వక్ఫ్ ఆధ్వర్యంలో ఉన్న భూముల నుంచి ఆదాయం జనరేట్ చేసే విధంగా రెండు మూడు నెలల్లో చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా పట్టణాల్లో మైనారిటీ కమ్యూనిటీ ఉన్నచోట హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేయాలన్నారు. మైనారిటీలకు క్రమం తప్పకుండా వైద్యం అందించేందుకు ప్రణాళిక రూపొందించాలన్నారు. మైనారిటీలకు అవసరమైన రుణాలు ఇవ్వాలన్నారు. ఆయా శాఖల పరిధిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని, కాంట్రాక్ట్, తాత్కాలిక, ప్రభుత్వ నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. నగర పరిధిలో క్రిస్టియన్ మైనార్టీలకు స్మశాన వాటిక కోసం స్థలాన్ని గుర్తించాలన్నారు. చర్చిలు, మసీదులకు పొసెషన్ సర్టిఫికేట్లు ఇవ్వాలన్నారు. మైనారిటీలకు అందించే అభివృద్ధి, సంక్షేమ ఫలాలను పూర్తిస్థాయిలో అందించాలన్నారు.

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మైనారిటీలకి ప్రత్యేకంగా ఒక డిగ్రీ కాలేజ్, ఒక ఇంటర్మీడియట్ కాలేజ్ నిర్మించాలి..: కమిటీ సభ్యులు మరియు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మరియు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా వెనుకబడిన జిల్లా అని, ఇక్కడ దాదాపు 3 లక్షలకు పైగా మైనారిటీల జనాభా కలిగి ఉందని, రెండు రోజులపాటు ఇక్కడ అనేకమైన సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు. ఖచ్చితంగా ప్రతి సంవత్సరం మైనారిటీ కమిషన్ అనంతపురం జిల్లాలో పర్యటిస్తుందన్నారు. గతంలో మైనారిటీల గురించి ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. అనంతపురం అర్బన్ మైనారిటీలు ఎక్కువ ఉండే నియోజకవర్గం అని, ఇక్కడ మైనారిటీలకి ప్రత్యేకంగా ఒక డిగ్రీ కాలేజ్ గానీ, ఒక ఇంటర్మీడియట్ కాలేజ్ గానీ నిర్మించాలని కోరుతున్నామన్నారు. ఇక్కడ చాలావరకు ముస్లిం మైనారిటీలు, క్రిస్టియన్లు చర్చిలు, మసీదులు కట్టారని, దాని పొసెషన్ సర్టిఫికేట్లు చాలా ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్నాయని, పొసెషన్ సర్టిఫికేట్లు ఇచ్చే విధంగా కృషి చేయాలన్నారు. మైనారిటీ రుణాలను కూడా ఇప్పించాలని, వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. మన రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనంతపురం జిల్లాకి మైనారిటీ కమిషన్ రావడం అనేది మొదటిసారని మైనారిటీ సోదరులంతా తెలిపారని, కమిటీ జిల్లాకి పర్యటనకు రావడం నిజంగా చాలా సంతోషంగా ఉందని, ఇందుకు మైనారిటీ కమిషన్ చైర్మన్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

మైనారిటీలలో పేదరికం, నిరక్షరాస్యతను అధిగమించడం కోసం అధికారులు, సిబ్బంది అందరూ బాధ్యతగా పనిచేయాలి : కమిటీ సభ్యులు కాంట్రాక్టర్ ఇసాక్ బాషా...

కమిటీ సభ్యులు కాంట్రాక్టర్ ఇసాక్ బాషా మాట్లాడుతూ మైనారిటీలలో పేదరికం, నిరక్షరాస్యత ఎక్కువగా ఉన్నాయని, వాటిని అధిగమించడం కోసం అధికారులు, సిబ్బంది అందరూ బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా విద్యాసంస్థల పరిస్థితిని స్వయంగా పరిశీలించడం జరిగిందని, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీని సందర్శించి అక్కడ విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నామని, ఒక స్కూల్‌ను సందర్శించిన సందర్భంగా అక్కడ పారిశుధ్యం బాగోలేకపోవడంతో వెంటనే అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు, లెక్చరర్ల నియామకాల్లోరోస్టర్‌పద్ధతులు సరిగ్గా అమలవుతున్నాయా లేదా అనే విషయాలను కూడా పరిశీలించడం జరుగుతోందన్నారు. ఇటువంటి సమస్యలన్నింటినీ పరిష్కరించడానికే ఈ కమిటీ కృషి చేస్తోందన్నారు.

మైనారిటీల సంక్షేమానికి తోడ్పడాలి : కమిటీ సభ్యులు సుందరపు విజయ్ కుమార్

కమిటీ సభ్యులు సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ కమిటీ ఏర్పడిన తర్వాత మొదటి అధికారిక పర్యటనగా అనంతపురం జిల్లాను ఎంచుకోవడం జరిగిందని, ఈ రెండు రోజుల పర్యటనలో జిల్లాలోని మైనారిటీల స్థితిగతులు, ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలు, విద్యా సంబంధిత అంశాలపై విస్తృత సమీక్ష నిర్వహించామన్నారు. జిల్లాలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అన్ని రకాల సంక్షేమ ఫలాలను అర్హులైన తుది లబ్ధిదారుని వరకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కమిటీ తరపున అవసరమైన అన్ని రకాల ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి మరియు నిధుల విడుదలకి తగిన మద్దతు అందిస్తామన్నారు. రాబోయే రోజుల్లో అధికారులందరూ మరింత అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా పనిచేసి మైనారిటీల సంక్షేమానికి తోడ్పడాలన్నారు.

జిల్లాలో మైనారిటీల సంక్షేమం మరియు విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం.. : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో మైనారిటీల సంక్షేమం మరియు విద్యాభివృద్ధి కోసం జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. జిల్లా జనాభా సుమారు 25 లక్షలు కాగా, అందులో మైనారిటీ జనాభా సుమారు 2.5 లక్షలుగా ఉందన్నారు. సమీక్షల్లో ఎస్సి, ఎస్టి, బిసి వర్గాల అభివృద్ధిపై చర్చించినట్లే, మైనారిటీల సంక్షేమంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. గత ఏడాదిన్నర కాలంలో ల్యాండ్ గ్రాంటింగ్, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియను జిల్లా యంత్రాంగం మద్దతుతో వేగవంతం చేశామన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా 'పిఎంజేవికే' పథకం కింద విద్యా వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అనంతపురం హెడ్‌క్వార్టర్స్‌లో చదువుకోవడానికి అధిక సంఖ్యలో విద్యార్థులు వస్తున్నందున, ఇక్కడి కళాశాలల్లో హాస్టల్ వసతులు, తరగతి గదుల పెంపునకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. మైనారిటీ జనాభా ఎక్కువగా ఉన్న మండలాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు సమీపంలో హాస్టల్ వసతులు కల్పించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. సమగ్ర శిక్ష, మైనారిటీ సంక్షేమ శాఖ మరియు డిఈఓల సమన్వయంతో గత 6-7 నెలల కాలంలో రెండు విడతల్లో (మొదటి విడతలో 8, ఇటీవల మరో 7) పాఠశాలల ప్రతిపాదనలను పంపడం జరిగిందన్నారు. పాఠశాలలు, వసతి గృహాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి 'స్వచ్ఛ భారత్ మిషన్' నిధుల ద్వారా గత ఏడాదిలో జిల్లాలోని ఎస్సి, ఎస్టి, బిసి సంక్షేమ హాస్టళ్లు మరియు రెసిడెన్షియల్ పాఠశాలల్లో సుమారు 400 కి పైగా టాయిలెట్ బ్లాక్స్ మంజూరు చేయగా, ఇప్పటికే 250 కి పైగా పనులు పూర్తయ్యాయని, మైనారిటీ విద్యా సంస్థల్లో కూడా ఇదే రీతిలో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపడతామన్నారు. ప్రధాన మైనారిటీ విద్యాసంస్థల్లో ప్రహరీ గోడల నిర్మాణం, కాంపౌండ్ వాల్స్, వైట్ వాషింగ్/ రంగులు వేసే పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈసదుపాయాలన్నింటినీ నిర్ణీత సమయం లోగా పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన వసతులు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అనంతరం శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ చైర్మన్, సభ్యులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి.రామసుబ్బారెడ్డి, సీపీఓ బాలజీనాయక్, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, డిఆర్డీఏ పిడి శైలజ, మెప్మా పిడి విశ్వజ్యోతి, డిటిడబ్ల్యూఓ శ్రీనివాసరావు, హౌసింగ్ పిడి శైలజ, నగర పాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, ఎస్డీసి ఆనంద్, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఎంహెచ్ఓ కట్ట వెంకటేశ్వర్లు, డిఇఓ అయూబ్ హుస్సేన్, డ్వామా పిడి సలీమ్ భాష, పంచాయతీరాజ్ ఎస్ఈ సుబ్బరాయుడు, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, బిసి సంక్షేమ శాఖ డిడి ఖుష్బూ కొఠారి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాసరావు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, ఎస్సి కార్పొరేషన్ ఈడి కుముద ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలు సమస్యలుపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి

శుక్రవారం నిర్వహించారు. మండలంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, పంటల సాగు, రైతుల అవసరాలు, తాగునీటి లభ్యత తదితర అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సమస్య తలెత్తే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, సాగునీటి విషయంలో రైతులకు అవసరమైన సహకారం అందించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడటంతో పాటు రైతుల సమస్యల పరిష్కారా నికి అవసరమైన చర్యలు చేపడతామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు.

## నిమజ్జన వేళ విషాద ఛాయలు...!

ఎదురు చూస్తున్న కుటుంబ సభ్యులకు.. ప్రమాద వార్త ఆందోళన కలిగించింది. ఆసుపత్రి వద్ద క్షతగాత్రుల బంధువుల ఆందోళన, కన్నీళ్లు కనిపించాయి. బాధితులకు భరోసా...ప్రమాద సమాచారం అందుకున్న మంత్రి కార్యాలయ ఇన్‌చార్జి హరీష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, ఎంపీడీవో వెంకటేశ్వరచౌదరి ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. పండుగ వేళ.. పెను విషాదం...వినాయక నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో సాగుతున్న వేళ చోటుచేసుకున్న ఈ ఘటన ధర్మవరం పట్టణాన్ని విషాదంలోముంచింది. ఒకవైపు వాయిద్యాలమోతలువినిపించాల్సిన సమయంలో.. మరోవైపు బాధిత కుటుంబాల రోదనలు వినిపించాయి. ఒక్క క్షణం నిర్లక్ష్యం ఓ చిన్నారి ప్రాణాన్ని బలిగొనడంతో పాటు మరికొందరిని ఆసుపత్రి పాల్జేసింది. పండుగ వేడుకల్లో పాల్గొనే ప్రతి ఒక్కరి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి గుర్తుచేసింది.



## సాగునీటి గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదు

అందించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ప్రాంతానికి నీటి భద్రత కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని చెప్పారు. వర్షాభావం, ఎల్‌నినో వంటి పరిస్థితులను ఎదుర్కొంటూ రైతులకు నీటి కొరత రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై సీఎం చంద్రబాబు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారని తెలిపారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల, వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభం వంటి కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పేర్కొన్నారు. హంద్రీ-నీవా పనులను కూడా వేగవంతం చేస్తున్నామని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు నీటి భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

నాగులకట్ట అభివృద్ధికి రూ.లక్ష సాయం::పెనుకొండలోని శ్రీరాములయ్య కాలనీలో నాగులకట్ట అభివృద్ధి కోసం మంత్రి సవిత తన సొంత నిధుల నుంచి రూ.లక్ష కేటాయిం చారు. ఈ సందర్భంగా స్థానికులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ పెనుకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని మంత్రి సవిత అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు,స్థానికప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలతో తల్లీబిడ్డల ఆరోగ్యానికి ముప్పు



– బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**గోరంట్ల, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** బాల్యం చదువుకోవడానికి.. భవిష్యత్తును నిర్మించుకోవడానికి.. బాల్య వివాహాలతో ఆ బాల్యాన్నే మధ్యలో ముగిస్తే జీవితాంతం అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులు తెలిపారు. బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భద్రత, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడటమే కాకుండా తల్లీబిడ్డల ప్రాణాలకు సైతం ముప్పు ఏర్పడే అవకాశముందని అవగాహన కల్పించారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 'బాల్య వివాహ ముక్త భారత్' కార్యక్రమంలో భాగంగా గోరంట్ల సచివాలయం--2 పరిధిలోని శివాలయం వీధిలో శుక్రవారం ప్రజలకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాజ స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను ప్రజలకు వివరించారు. డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రూప మాట్లాడుతూ గ్రామ పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజలు, మహిళా సంఘాలు, యువత, తల్లిదండ్రులు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి, వివాహం జరగకుండా అడ్డుకోవాలని సూచించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ బాల్య వివాహం వల్ల బాలికలు శారీరకంగా, మానసికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు. చిన్న వయసులో వివాహం, గర్భధారణ వల్ల రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని తెలిపారు. తల్లికి ఆరోగ్య సమస్యలతో పాటు ప్రసవ సమయంలో సమస్యలు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, మాతృ మరణాలు,శిశుమరణాలు సంభవించే అవకాశాలు కూడా పెరుగుతాయని వివరించారు. చిన్న వయసులో గర్భధారణ వల్ల తల్లి, శిశువు ఇద్దరి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంటుందని తెలిపారు. బాలికల విద్య మధ్యలోనే ఆగిపోవడం, ఆర్థికంగా ఇతరులపై ఆధారపడాల్సి రావడం, కుటుంబ జీవితంలో ఒత్తిళ్లు పెరగడం వంటిఅనేక సమస్యలు బాల్య వివాహ కారణంగా ఏర్పడతాయనిపేర్కొన్నారు. అందువల్ల తల్లిదండ్రులు బాలికలకు చదువు కొనసాగించే అవకాశం కల్పించాలని, బాల్యాన్ని వివాహంతో కాకుండా విద్యతో, నైపుణ్యాలతో, మంచి భవిష్యత్తుతో ముడిపెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శిరూప, ఐసీడీఎస్ సూపర్వైజర్ శంకరమ్మ, ఎమ్మెస్కే లక్ష్మి, చంద్రసేన, జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ శివలత, బాలల సహాయవాణి 1098 కౌన్సిలర్ రాజేష్, అంగన్వాడీ కార్యకర్తలు నూర్జహాన్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు

# వ్యర్థ పదార్థాలతో కళాఖండాలు..
# ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన



**ధర్మవరం, సెప్టెంబరు 18,మనంన్యూస్ :** స్వచ్ఛతాహిసేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా లేయోలా స్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వ్యర్థ పదార్థాలతో ఆకట్టుకునే కళాఖండాలను రూపొందించారు.వ్యర్థ పదార్థాలను సృజనాత్మకంగా వినియోగిస్తూ వివిధ కళాకృతులను తయారు చేసిన విద్యార్థులు.. వాటి ద్వారా పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత ప్రాధాన్యతను చాటి చెప్పారు.ముఖ్యంగాప్రమాదకరమైన ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులు అవగాహన కల్పించారు.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, వ్యర్థాలను తడి-పొడి చెత్తగా వేరు చేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగాభావించి పరిసరాల పరిశుభ్రతకు కృషిచేయాలనివిద్యార్థులు సందేశమిచ్చారు.విద్యార్థులసృజనాత్మకతను ఉపాధ్యాయులుఅభినందించారు. స్వచ్ఛతా హిసేవాకార్యక్రమాల ద్వారాపాఠశాల స్థాయినుంచేపరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి మూగజీవాల బలి

– తెగిపోయిన విద్యుత్ వైరు సకాలంలో మరమ్మతు చేయకపోవడంతో విషాదం.. నీటిలో విద్యుత్ ప్రవాహం



**పుట్టపర్తి సెప్టెంబర్ 18 మనంన్యూస్ :** అధికారుల నిర్లక్ష్యం మూగజీవాల ప్రాణాలను బలిగొంది. విద్యుత్ వైరు తెగిపోయిన విషయం తెలిసినా సకాలంలో మరమ్మతులు చేపట్టకపోవడంతో రెండు ఆవులు విద్యుత్ షాక్కు గురై మృతి చెందిన విషాద ఘటన పుట్టపర్తి మండలంలో చోటుచేసుకుంది. వినాయక నిమజ్జనం సందర్భంగా తెగిపోయిన విద్యుత్ వైరు మరమ్మతులకు నోచుకోకపోవడమే ప్రమాదానికి కారణమైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రి కురిసిన వర్షంతో పరిసర ప్రాంతంలో నీరు నిలిచిపోవడంతో విద్యుత్ ప్రవాహం నీటిలోకి వ్యాపించి ప్రమాదకర పరిస్థితి ఏర్పడినట్లు సమాచారం.పుట్టపర్తి మండలం వెంగళమ్మ చెరువు పంచాయతీ పరిధిలోని వీరాంజనేయపల్లిలో ఈ ఘటన చోటుచేసుకుంది. వినాయక నిమజ్జనం సందర్భంగా విద్యుత్ వైరు తెగిపోయినప్పటికీ సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టలేదని స్థానికులు చెబుతున్నారు. ఇదే సమయంలో రాత్రి వర్షం కురవడంతో తెగిపోయిన వైరు నుంచి విద్యుత్ ప్రవాహం నీటిలోకి చేరినట్లు తెలుస్తోంది. అదే ప్రాంతంలో రైతు లక్ష్మీనారాయణకు చెందిన రెండు ఆవులను కట్టేసి ఉంచారు. విద్యుత్ ప్రవాహం ఉన్న విషయం తెలియని ఆవులు నీటిలోకి వెళ్లడంతో ఒక్కసారిగా విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి. ప్రమాదాన్ని గుర్తించేలోపే రెండు మూగజీవాలు ప్రాణాలు కోల్పోయాయి.రైతు లక్ష్మీనారాయణకు రెండు ఆవుల మృతి తీవ్ర ఆర్థిక నష్టాన్ని మిగిల్చింది. వ్యవసాయంతో పాటు పశుపోషణపై ఆధారపడే రైతు కుటుంబానికి ఆవుల మృతి పెద్ద దెబ్బగా మారింది. తమ జీవనాధారమైన పశువులను కోల్పోయిన రైతును ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. విద్యుత్ వైరు తెగిపోయిన వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేసి మరమ్మతులు చేపట్టి ఉంటే ప్రమాదాన్నినివారించవచ్చని స్థానికులు అంటున్నారు. ప్రజల ప్రాణాలకు మాత్రమే కాకుండా పశువుల భద్రతకు కూడా విద్యుత్ శాఖ అధికారులు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.తెగిపోయిన విద్యుత్ వైర్లను ఎప్పటికప్పుడు గుర్తించి మరమ్మతులు చేపట్టడంతో పాటు, వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. మృతి చెందిన రెండు ఆవులకు ప్రభుత్వం నిబంధనల మేరకు తక్షణమే నష్టపరిహారం అందించి బాధిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు

# ఎన్టీఆర్ పెన్షన్ భరోసా
# పథకంనకు 1856 దరఖాస్తులు

– ఎంపీడీఓ రామారావు



**అమరాపురం, సెప్టెంబర్ 18,మనంన్యూస్:** ప్రభుత్వం ఆదేశాలమేరకు అర్హులైన వారి నుండి ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథం ద్వారా మండలంలో అన్నివిధాలకు చెందిన వారినుండి మొత్తం 1856 దరఖాస్తులు వచ్చినట్లు అమరాపురం ఎంపీడీఓ డి. రామారావు తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ మండలంలోని 11 గ్రామ పంచాయతీ గ్రామాలు కలసి ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం నకు మొత్తం 1856 లబ్ధిదారుల నుండి దరఖాస్తులు వచ్చాయన్నారు. వాటిలో వృద్ధాప్య 1019, వితంతువులు 391,వికలాంగులు 122,ఒంటరి మహిళా తదితరులకు సంబంధించి 324 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ వివరించారు. వీరికి ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన తర్వాత పెన్షన్ నగదు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ రామారావు వెల్లడించారు.

# రూ.34 వేలతో వినాయకుడి
# లడ్డూ ప్రసాదం దక్కించుకున్న సుధాకర్ రెడ్డి

– ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం - భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

**లేపాక్షి, సెప్టెంబర్ 18(మనంన్యూస్):** లేపాక్షి గ్రామంలో వినాయక నిమజ్జనోత్సవం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగావీవర్స్ కాలనీలోని విద్యావినాయక సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద స్వామివారి ప్రసాద లడ్డూ వేలం పాటను భక్తుల సమక్షంలో ఉత్సాహంగా నిర్వహించారు.వేలం పాటలో గ్రామానికి చెందినశ్రీ రామిరెడ్డికుమారుడు సుధాకర్ రెడ్డిరూ.34,000(ముప్పై నాలుగు వేలరూపాయలు) పలికివినాయక స్వామివారిదివ్య లడ్డూప్రసాదాన్ని దక్కించుకున్నారు. వేలం పాట సందర్భంగా భక్తులు, కాలనీవాసులు, సమితి సభ్యుల్లో ఉత్సాహం నెలకొంది.అనంతరం విద్యా వినాయక సేవ సమితి సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, యువకుల నృత్యాల మధ్య వినాయక విగ్రహాన్నిభక్తిశ్రద్ధలతో ఊరేగింపుగాతీసుకెళ్లి నిమజ్జనంచేశారు.ఈ కార్యక్రమం భక్తుల సందడి, ఆధ్యాత్మిక వాతావరణం నడుమ ఘనంగా ముగిసింది.



# ఆపరేషన్ అవసరం లేకుండానే లివర్ క్యాన్సర్ కు అధునాతన చికిత్స

– తొడలోని ధమని ద్వారా కాథెటర్ పంపి కణితికి నేరుగా కీమో మందులు



**అనంతపురం, సెప్టెంబరు 18, మనంన్యూస్ :** లివర్ (కాలేయం)లో ఏర్పడిన క్యాన్సర్ కణితికి శస్త్రచికిత్స లేకుండా ఓ 64 ఏళ్ల వ్యక్తికి కిమ్స్ సవీరాఆసుపత్రివైద్యులు అధునాతన ట్రాన్స్ఆర్టీరియల్ కీమో-ఎంబోలైజేషన్ ద్వారా చికిత్సను విజయవంతంగా చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలనుచికిత్సనందించిన కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డా. ఎస్.కె. పృథ్వీరాజ్, కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డా. పి. వెంకటసింహా వెల్లడించారు. అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం చీకలగురికి గ్రామానికి చెందిన ఎర్రిస్వామి (64) కడుపునొప్పితో బాధపడుతూ స్థానికంగా వైద్యులను సంప్రదించారు. అక్కడ నిర్వహించిన పరీక్షల్లో కాలేయంలో కణితి ఉన్నట్లు గుర్తించారు. మెరుగైన వైద్యం కోసం ఈనెల 9న కిమ్స్ సవీరా ఆసుపత్రిలో చేరారు. ఇక్కడ చేసిన పెట్ సిటి మరియు ఎఫ్ఎన్ఏసి తదితరపరీక్షలుచేశాం. ఈపరీక్షల్లోరోగికి హెపాటో సెల్యులర్ కార్సినోమా (ఎజఇ) అనే కాలేయ క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. అనంతరం ఆంకోసర్జరీ విభాగం వైద్యుల అభిప్రాయం తీసుకోగా, రోగి శస్త్రచికిత్సకు అనుకూలంగా లేరు. దీంతో ఇంటర్వెన్షనల్ రేడియాలజీ విభాగం వైద్యులు రోగి ఆరోగ్య పరిస్థితి, కణితి స్వభావం తదితర అంశాలను పరిశీలించి టిఏసిఈ చికిత్సను సూచించారు. తొడలోని ధమని ద్వారా సన్నని కాథెటర్ను కాలేయంలోని కణితికి రక్తాన్ని సరఫరా చేసే ధమని వరకు పంపించి, కీమోథెరపీ మందులను నేరుగా కణితి వద్దకు అందించడం ఈ చికిత్స ప్రత్యేకత. సెప్టెంబరు 10న డా. ఎస్.కె. పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో టిఏసిఈ ప్రక్రియ నిర్వహించారు. ఈ విధానంలో తొడలోని ధమని ద్వారా సన్నని కాథెటర్ను ప్రవేశపెట్టి, రక్తనాళాల మార్గంలో కాలేయంలోని క్యాన్సర్ కణితికి రక్తాన్ని అందించే ధమని వరకు తీసుకెళ్లారు. అనంతరం కీమోథెరపీ మందులను నేరుగా కణితికి చేరేలా అందించారు. దీంతో శరీరంలోని ఇతర భాగాలకు మందుల ప్రభావం తక్కువగా ఉండేలా చూసి, కణితిపై స్థానికంగా చికిత్స అందించడానికి అవకాశం ఉంటుంది. ప్రక్రియ అనంతరం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండటంతో వైద్యుల పర్యవేక్షణలో ఉంచి అనంతరం డిశ్చార్జ్ చేశారు. భవిష్యత్తులో మరిన్ని కీమోథెరపీలు అవసరం ఉండనున్నాయి. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని రోగికి సూచించామని తెలిపారు. కాలేయ క్యాన్సర్ ప్రతి రోగిలో ఒకే విధంగా ఉండదని, కణితి పరిమాణం, వ్యాప్తి, కాలేయ పనితీరు, రోగి మొత్తం ఆరోగ్య పరిస్థితి ఆధారంగా చికిత్స విధానాన్ని నిర్ణయిస్తామని తెలిపారు. కొన్ని సందర్భాల్లో శస్త్రచికిత్స సాధ్యం కాని రోగులకు టిఏసిఈ వంటి ఇంటర్వెన్షనల్ విధానాలు చికిత్సల్లో ఉపయోగపడతాయని పేర్కొ న్నారు. అయితే క్యాన్సర్ వచ్చిన ప్రతీ రోగికి ఈ పక్రియ సాధ్యం కాకపోవచ్చున్నారు. కాలేయంలో కణితి లేదాఅనుమానాస్పద లక్షణాలు కనిపించి నప్పుడు ఆలస్యం చేయకుండా నిపుణులను సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

## అదుపుతప్పి పొలంలోకి దూసుకెళ్లిన ఏపీఎస్ఆర్టీసీ బస్

– ప్రమాదం నుండి బయట పడి ఊపిరి పీల్చుకున్న విద్యార్థులు



**మడకశిర, సెప్టెంబర్ 18,మనం న్యూస్:** ఏపీఎస్ఆర్టీసీ మడకశిర డిపో కు చెందిన విద్యార్థుల బస్ ప్రమాద వశాత్తు అదుపు తప్పి పొలంలోకి వెళ్లిన సంఘటన శుక్రవారం ఉదయం గుడిబండ మండలంలో చోటు చేసకుంది. ప్రత్యేక్ష సాక్షులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గుడిబండ మండలంలోని కదుపులయపాళ్యం గ్రామ సమీపంలో టర్నింగ్ వద్ద ఆర్టీసీ విద్యార్థుల బస్ అదుపుతప్పి పొలంలో దూసుకెళ్లింది. అదృష్ట వశాత్తు ప్రమాదంనుండి విద్యార్థులు క్షేమంగా బయటపడిఊపిరి పీల్చు కున్న రన్నారు. ఈ బస్‌లోదాదాపు 100నుంచి 150వరకువిద్యార్థులు ఉన్నారన్నారు. ఈ బస్సు గుడిబండ మండలం నాచేపల్లి నుంచి గుడిబండ మీదగా జవ నదుకు,రామాయన హట్టి, కదుపులయపాళ్యం గ్రామాల మీదగా మడకశిరకు చేరుకుంటుందన్నారు.ప్రమాదానికి గలకారణాలు,విద్యార్థులకు దెబ్బలుతగిలి ఏదైనా అయిందాఅన్న విషయాలు పోలీస్ దర్యాప్తులో తెలియాల్సి ఉంది.



## కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు మంజూరుకు ప్రత్యేక చర్యలు

– పెన్షన్ లబ్దిదారులకు భరోసా కల్పించిన తహసీల్దార్ హనుమంతు



**అమరాపురం, సెప్టెంబర్ 18,మనంన్యూస్:** కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు మంజూరు కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అమరాపురం తహసీల్దార్ బి. హనుమంతు తెలిపారు. శుక్రవారంతనకార్యాలయంలో అయన మాట్లాడుతూ కులశీ, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు కోసం బాధిత లబ్ధిదారులు రోజు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరగకుండా, తమ తమ గ్రామ సచివాలయంలోనే దరఖాస్తు చేసుకోవాలన్నారు.దరఖాస్తు చేసుకున్న ప్రజలు, విద్యార్థులు స్థానిక గ్రామ సచివా లయాలలోనే కులం,ఆదాయం తదితర ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చని తహసీల్దార్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న బాధితులకు ధ్రువీకరణ పత్రాలను ఆప్ లోడు చేసే విషయంలో నిర్లక్ష్యం విడ నాడాలన్మారు. కులం, ఆదాయం తదితర ధ్రువీకరణ మంజూరుకు సిస్టంలో ఆప్ లోడ్ చేయకుండా నిర్లక్ష్యంచేస్తే మాత్రం అలాంటి వారిపై చర్యలు తప్పవని తహసీల్దార్ హనుమంతు హెచ్చరించారు.

## ఇదే నెల 30లోపల పంట సాగు చేసిన ప్రతిరైతు ఈ పంట నమోదు చేసుకోవాలి

– అమరాపురం ఎఓ మంజునాథ్



**అమరాపురం, సెప్టెంబర్ 18,మనంన్యూస్:** ఇదే నెల 30వ తేదీ లోపల పంట సాగు చేసిన ప్రతి ఒక్కరైతులు ఈ పంట నమోదు చేసుకోవాల్సిందిగా అమరాపురం మండల వ్యవసాయ శాఖ అధికారి మంజునాథ్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ ఈ పంట నమోదులో భాగంగా శుక్రవారంతమ్మడేపల్లి రెవెన్యూ గ్రామాలపంట పొలాల్లోపంట నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మండలంలోని ప్రతి రైతు కూడ ఈ పంటనమోదు చేసుకుంటేనేప్రభుత్వం అందిస్తున్న రాయితి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కావున మండలంలోని ప్రతి రైతులు కూడా ఈ నెల 30లోపల ఈ పంటనమోదు చేసుకుని ప్రభుత్వ సంక్షేమ ఫలాలుతో లబ్దిపొందాల్సిందిగా ఎఓ మంజునాథ్ కోరారు.ఈ కార్యక్రమంలో తమ్మడేపల్లి రెవెన్యూ గ్రామాలరైతుసేవాకేంద్రాలఇంచార్జీలుషఫీయా,మహాలక్ష్మీరైతులు పాల్గొన్నారు.

# యువతకు బంగారు పునాదులు వేస్తున్నాం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- మాది జెన్ జీ పక్షపాతి ప్రభుత్వం
- 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- ఏటా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
- ఈ ఏడాది 10,060కు పైగా పోస్టుల భర్తీకి నిర్ణయం
- పరిశ్రమల ఏర్పాటుతో స్థానికంగానే ఉద్యోగాల కల్పన
- యువత కోసం రేయింబవళ్లు శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు
- నిరుద్యోగులను మోసగించిన జగన్
- యువత లక్ష్యాలను సాధించాలి : మంత్రి సవిత
- పెనుకొండలో ఘనంగా 'యువత భవితకు భరోసా'



**పెనుకొండ సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను జగన్ మోసగిస్తే, ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తూ రాష్ట్ర యువతకు బంగారు పునాదులు వేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తమది జెన్ జీ ప్రభుత్వమని, చదువుకున్న యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. నైపుణ్యం పోర్టల్ ను ఏర్పాటు చేసి, అందులో నిరుద్యోగ యువతకు అవసరమయ్యే ఉద్యోగావకాశాలు, స్కిల్ పెంచుకునే వివరాలు పొందుపర్చామన్నారు. యువశక్తితో 2047 నాటికి ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలబెడతామని ధీమా వ్యక్తంచేశారు. పెనుకొండ పట్టణంలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువత భవితకు భరోసా కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఆమె తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. చదు వులు పూర్తికాగానే యువతకు ఉద్యోగాలు లభించేలా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. కేవలం రెండేళ్ల కాలంలో ఏపీకి రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతా ల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు చేసి, స్థానికంగానే ఉద్యోగాలు లభించేలా చర్యలు తీసుకొంటున్నారని మంత్రి సవిత తెలిపారు. ఏటా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ...యువతకు ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని మంత్రి సవిత తెలిపారు. ఈ ఏడాది 10,060 పోస్టుల భర్తీకి జాబ్ క్యాలెండర్ ను మంత్రి లోకేశ్ విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. దీనిలో భాగంగా ఇటీవల ఏపీపీఎస్సీ ద్వారా 892 ఉద్యో గాలు, పోలీస్ డిపార్ట్ మెంట్ లో 2,050 పోస్టులు, అగ్నిమాక డిపార్ట్ మెంట్‌లో 147 డ్రైవర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. మూడు వేల టీచర్ పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నారన్నారు. రాబోయే మూడేళ్లలో మూడు డీఎస్సీలు నిర్వహించనున్నామని తెలిపారు. ఇకపై ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, యువత బంగారు పునాదులు వేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. నిరుద్యోగులను మోసగించిన జగన్...ఏటా జాబ్ క్యాలెంటర్, డీఎస్సీ నిర్వహిస్తామంటూ అధికారంలోకి వచ్చిన జగన్ మాట తప్పి నిరుద్యోగులను మోసగించారని మంత్రి సవిత మండిపడ్డారు. అయిదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేని అసమర్థుడు జగన్ అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, మెగా డీఎస్సీని మంత్రి నారా లోకేశ్ ఎంతో పారదర్శకంగా, అక్రమాలకు తావులేకుండా నిర్వహించారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వడం ఓర్చుకోలేని జగన్... మెగా డీఎస్సీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మాది జెన్ జీ పక్షపాతి ప్రభుత్వం...అంతకుముందు మంత్రి సవిత... పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీకళాశాలలోవిద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాల నిర్దేశించుకుని, వాటిని సాధించాలని సూచించారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం గర్వపడేలా ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,అవసరంమేరకేసెల్ ఫోన్లు ఉపయోగించాలని తెలిపారు. నైపుణ్యం పోర్టల్ ను ఏర్పాటు చేసి అందులో ఉద్యోగ అవకాశాలు, స్కిల్ పెంచునే విధానాలను పొందుపర్చామని, తమది జెన్ జీ పక్షపాత ప్రభుత్వమని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి

– కలెక్టరేట్‌లో ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనార్టీ సంక్షేమ కమిటీ సమీక్ష.. సమావేశంలో పాల్గొన్న చైర్మెన్ నసీర్ అహ్మద్, కమిటీ సభ్యులు, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్ , సుందరపు విజయ్ కుమార్



**అనంతపురం, కలెక్టరేట్ సెప్టెంబర్ 18 మనంన్యూస్ :** జిల్లాలో మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రిజర్వేషన్ల అమలు తీరును సమీక్షించేందుకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో శుక్రవారం జరిగిన ఈ సమావేశానికి కమిటీ చైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్ , కమిటీ సభ్యులు, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్ , సుందరపు విజయ్ కుమార్ , వక్ఫ్ బోర్డు సీఈవో యాకుబ్ భాష , ఎమ్మెల్సీ ఇసాక్ భాషా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ , జిల్లా ఎస్పీ పి. జగదీష్ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు సమావేశంలో పాల్గొని మైనారిటీలకు అందుతున్న సంక్షేమ సేవలు, రిజర్వేషన్ల అమలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై కమిటీకి వివరాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లాలో మైనారిటీలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, విద్యా మరియు ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న ప్రయోజనాలు, రిజర్వేషన్ల అమలు, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అర్హులైన ప్రతి మైనారిటీ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిటీ సూచించింది. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ, మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా క్షేత్రస్థాయిలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత వంటి రంగాల్లో మైనారిటీ యువతకు మరిన్ని అవకాశాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



రిజర్వేషన్ల అమలులో ఎక్కడైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించి పరిష్కరించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. మైనారిటీ విద్యార్థులకు విద్యాపరంగా అవసరమైన సహకారం అందించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. మైనారిటీలసమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలను తీసుకోవడమే కమిటీ పర్యటన ప్రధాన ఉద్దేశమని చైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్ తెలిపారు. వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు తమ శాఖల పరిధిలో మైనారిటీల కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలపై వివరాలను కమిటీకి అందజేశారు.

# చంద్రగిరిలో ఘనంగా గణేష్ నిమజ్జనం : భక్తిశ్రద్ధల నడుమ ప్రత్యేక పూజలు

▪ రు I. 20 లక్షలకు లడ్డు ప్రసాదం సొంతం చేసుకున్న పోతిరెడ్డి ▪ పిల్లలు, యువకులు, మహిళలు, వృద్ధుల కేరింతలతో పల్లెలో పండుగ సందడి



**పెనుకొండ సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** పెనుకొండ మండలంలోని చంద్రగిరి గ్రామంలో గురువారం సాయంత్రం గణేష్ నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలు, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు . గణపతి నామస్మరణలు, మేళతాళాలు, యువత కేరింతలతో గ్రామ వీధులు సందడిగా మారాయి. వినాయక ఉత్సవాల్లో భాగంగా మండపం వద్ద ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. విఘ్నేశ్వరుడి కృపతో గ్రామ ప్రజలకు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, పాడిపంటలు సమృద్ధిగా కలగాలని ప్రార్థించారు.



ఈ సందర్భంగా మండపం వద్ద మొదటి రోజు నుండి మ్యూజికల్ చైర్స్ లెమన్ స్పూన్ ముగ్గుల పోటీలు మొదలగు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలిచిన అభ్యర్థులకు బహుమతులు అందజేశారు . చిన్న పెద్ద మహిళలు యువకులు తేడా లేకుండా నృత్యాలు చేశారు. ఉత్సవాల్లో నిర్వహించిన లడ్డూ వేలంపాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు ఉత్సాహంగా పాల్గొనగా, ఇస్లాపురం సింగిల్ విండో అధ్యక్షుడు పోతిరెడ్డి 1,20,000 రూపాయలకు పెద్ద లడ్డూను దక్కించుకోగా, చిన్న లడ్డు ను ప్రభాకర్ కుమారుడు వంశీ 50000 రూపాయలకు, మరొక లడ్డు అక్షిత( భూమి ) 25500 రూపాయలకు, గణనాథుడి పూలహారం గంగన లక్ష్మీనారాయణ రెడ్డి 23000 రూపాయలకు దక్కించుకున్నారు . లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్న సభ్యులకు హార్డ్వేర్ వినాయక సేవా సమితి సభ్యులు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా భక్తుల మధ్యఉత్సాహంనెలకొంది. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై వినాయక విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఊరేగింపులో పిల్లలు, యువకులు, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి వీడ్కోలు పలికారు. మేళతాళాల నడుమ యువకులు ఉత్సాహంగా కేరింతలు కొడుతూ నృత్యాలు చేయగా, చిన్నారులు ఆనందంతో సందడి చేశారు. మహిళలు భక్తిశ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొన్నారు. వృద్ధులు సైతం ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని గణనాథుడి ఆశీస్సులుకోరుకున్నారు. దీంతో చంద్రగిరి గ్రామం మొత్తం భక్తి, ఆనందోత్సాహాలతో కళ కళలాడింది. గణపతి నామస్మరణలు, జయజయ ధ్వానాల మధ్య నిమజ్జన కార్యక్రమం కన్నుల పండువగా



సాగింది. 'గణపతి బప్పా మోరియా.. వచ్చే ఏడాది మళ్లీ రావయ్యా' అంటూ భక్తులు నినదిస్తూ గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం భక్తాదులకు శనగ గుగ్గిళ్లు పులిహోర ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంజునాథ్‌రెడ్డి,మహేంద్ర రెడ్డి, రాజ్ కుమార్‌రెడ్డి, డీలర్‌నాగరాజు, గొల్ల ప్రభాకర్, భాష, బాబు షెక్షావలి,సాయినాథ్, రఘు, ఉప్పర శ్రీరాములు ,కుమార్,జయరాములు,గోపాల్ రెడ్డి, ము త్యాలు, రవితేజ,గొల్ల రాజు, గొల్ల సుధాకర్, విశ్వనాథ్, శివయ్య,మాదిగమల్లేష్, జయచంద్ర, వేణు, దిలీప్, గ్రామ ప్రజలుపిల్లలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# విఆర్ఎలు ఎదుటకొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

– తహసీల్దార్‌కు వినతి పత్రం అందించిన విఆర్ఎలు

**అమరాపురం, సెప్టెంబర్ 18,మనం న్యూస్:** విఆర్ఎలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ మండలంలోని విఆర్ఎలు శుక్రవారం స్థానిక తహసీల్దార్ బి. హనుమంతు కు వినతి పత్రం అందించి డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా విఆర్ఏ మండల యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఏపీ విఆర్ఎల జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) పిలుపు మేరకు గ్రామ రెవెన్యూ సాయకులు (విఆర్ఏ)లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిస్కారం కోసం సమ్మె నోటీసులో భాగంగా తమ సమస్యలను 15వ తేదీ లోపల పరిష్కరించని పక్షంలో 16వ తేదీనుండి వి ఆర్ఎలు నిర వదిక సమ్మెకు సిద్ధమవుతామని చెప్పిన దానిలో భాగంగానే నేటి నుండి మండలంలోని విఆర్ఎలు సమ్మె చేపట్టనున్నట్లు వారు తెలిపారు. తాము ఎదుర్కొంటున్న ప్రధాన డిమాండ్లు విఆర్ఎలకు పే స్కెల్ ఇవ్వాలని,అర్హులైన గ్రామ రెవెన్యూ సహాయకులకు పదోన్నతి కల్పించాలని,నామినిగా విధులు నిర్వహిస్తున్న వారిని రెగ్యులర్ విఆర్ఎలుగా నియమించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఇదే విషయమై తమ డిమాండ్లుతో కూడిన వినతి పత్రంను తహసీల్దార్ కు అందించి అభ్యర్థిచారు. ఈ కార్యక్రమంలో మండలంలోని విఆర్ఎలు, నామినిలు,మహిళ, పురుష విఆర్ఎలు పాల్గొన్నారు



# వినాయక నిమజ్జనంలో విషాదం.. చిన్నారి మృతి



**ధర్మవరం, సెప్టెంబరు 18, మనం న్యూస్ :** వినాయక నిమజ్జన ఊరేగింపులో విషాదం చోటుచేసుకుంది. ధర్మవరం పట్టణంలోని శివనగర్ బ్రహ్మంగారి గుడి వద్ద శుక్రవారం నిమజ్జనానికి వెళ్తున్న భక్తులపైకి ట్రాక్టర్ దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఏడుగురు గాయపడగా.. తొమ్మిదేళ్ల చిన్నారి వర్షిత మృతి చెందింది.సమాచారం అందుకున్న మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జి హరీష్‌బాబు వెంటనే ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులను సంప్రదించి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం ప్రమాదంలో మృతి చెందిన చిన్నారి వర్షిత పార్థివదేహాన్ని సందర్శించి హరీష్‌బాబు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖామంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్‌యాదవ్‌తోహరీష్‌బాబు ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ చిన్నారి కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. భద్రతే ప్రథమ ప్రాధాన్యత వినాయక నిమజ్జన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హరీష్‌బాబు సూచించారు. ఇలాంటి దురదృష్టకర ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు, సంబంధిత అధికారులు మరింత అప్రమత్తంగాఉండాలని కోరారు. ప్రమాదానికి కారణమైన వారిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు. గాయపడిన వారికి వైద్యంలో ఎలాంటి లోటు లేకుండా చూడాలని, మృతి చెందిన చిన్నారి కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేలా చర్యలు తీసుకుంటామని హరీష్‌బాబు తెలిపారు.



# లీప్ యాప్‌లోని టెక్నికల్ సమస్యలను పరిష్కరించండి

– ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి



**అనంతపురం, సెప్టెంబర్ 18, మనంన్యూస్ :** రాష్ట్ర ఐటి సెల్ నోడల్ అధికారి రమేష్, రాష్ట్ర ఐటి సెల్ బృందం అనంతపురం వచ్చిన సందర్భంగా వారిని జిల్లా విద్యాశాఖ కార్యాలయం నందు ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి, ఎస్టీయు నాయకులు కలిసి లీప్ యాప్ లోని టెక్నికల్ సమస్యలను పరిష్కరించి యాప్ నాణ్యతను, స్పీడ్ ను పెంచి ఉపాధ్యాయులు హాజరు సకాలంలో పడేటట్లు చూడాలని కోరారు. సకాలంలో ఉపాధ్యాయులు పాఠశాలకు చేరుకొని ఉదయం 8.50 నుంచి 9 గంటల మధ్యలో హాజరు వేసే టప్పుడు చాలా మంది ఉపాధ్యాయుల ముఖ హాజరు టెక్నికల్ సమస్యవల్ల తీసుకోవడం లేదు. అలాగే లీవ్‌లు అర్ధరోజు ఉపయోగించు కొనే క్రమంలో ఇబ్బంది ఉంది. అర్ధ రోజు లీవ్‌నుఅప్లై చేసుకొని అనివార్యకారణాలవల్ల కాన్సిల్ చేసుకోవాలంటేఇబ్బంది ఉంది. వాటి సమస్యను పరిష్కరించాలని కోరగా అన్ని టెక్నికల్ సమస్యలను సానుకూలంగా విని తప్పకుండా పరిస్కరిస్తామని తెలియజేశారు.

# గుడిబండలో ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకంనకు 1644 దరఖాస్తులు

– ఎంపీడీఓ డాక్టర్ కేశవ రెడ్డి



**గుడిబండ, సెప్టెంబర్ 18,మనంన్యూస్:** ప్రభుత్వం ఆదేశాలమేరకు అర్హులైన వారి నుండి ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథం ద్వారా గుడిబండ మండలంలో అన్నివిధాలకు చెందిన వారినుశీడి మొత్తం 1644 దరఖాస్తులు వచ్చినట్లు గుడిబండ ఎంపీడీఓ డాక్టర్ పి.కేశవ రెడ్డి తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ మండలంలోని 15 గ్రామ పంచాయతీలు కలసి ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకంనకు మొత్తం 1644మంది లబ్దిదారుల నుండి దరఖాస్తులు వచ్చాయాన్నారు. వాటిలో వృద్ధాప్య 868,డప్పు కళాకారులు 153, వితంతువులు 388, వికలాంగులు 130,ఒంటరి మహిళా 14, తదితరులకు సంబంధించి 91 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ వివరించారు. వీరికి ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన తర్వాత పెన్షన్ నగదు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ కేశవ రెడ్డి వెల్లడించారు.

# మహిళా హక్కులపై అవగాహనతోనే సాధికారత

గృహహింస, మద్యపానం వల్ల ఎదురయ్యే సమస్యలపై నాటిక ద్వారా చైతన్యం

**పెనుకొండ సెప్టెంబర్ 18 మనంన్యూస్ :** టింబక్టు కలెక్టివ్ ఆర్థిక సహకారంతో దుర్గాశక్తి సొసైటీ ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పెనుకొండ మండలం అడదాకులపల్లి గ్రామంలో దుర్గాశక్తి సొసైటీ అధ్యక్షురాలు టి. ముంతాజ్, సీఈఓ జ్ఞానేశ్వరి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, మహిళలపై జరుగుతున్న గృహహింస, మద్యపానం కారణంగా కుటుంబాల్లో తలెత్తుతున్న సమస్యలు, వాటిని ఎదుర్కొనే విధానాలపై అవగాహన కల్పించారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను దుర్గాశక్తి టీం సభ్యులు నాటిక రూపంలో ప్రదర్శించి, చట్టపరమైన పరిష్కార మార్గాలను వివరించారు. దుర్గాశక్తి సొసైటీ పెనుకొండ, సోమందేపల్లి మండలాల్లో 9,627 మంది సభ్యులతో పనిచేస్తోందని, మహిళల హక్కుల పరిరక్షణతో పాటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మహాశక్తి సీఈఓ రమీజా, దుర్గాశక్తి సొసైటీ పాలకవర్గ సభ్యులు, టీం సభ్యులు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన సుమారు 50 మంది మహిళలు సదస్సుకు హాజరై మహిళా చట్టాలపై అవగాహన పొందారు.



## వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

– డిప్యూటీ తహసీల్దార్ సురేష్‌బాబుకు వినతిపత్రం



**డి. హీరేహాళ్, సెప్టెంబర్ 18, మనంన్యూస్:** గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏలు) ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ డి. హీరేహాళ్ మండల వీఆర్ఏలు శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ సురేష్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఏపీ వీఆర్ఏల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) పిలుపు మేరకు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె నోటీసు ఇచ్చినట్లు వీఆర్ఏల మండల యూనియన్ నాయకులు తెలిపారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకపోవడంతో నిరవధిక సమ్మెకు సిద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు. వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని, అర్హులైన గ్రామ రెవెన్యూ సహాయకులకు పదోన్నతులు కల్పించాలని, నామినీ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న వారిని రెగ్యులర్ వీఆర్ఏలుగా నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఏళ్లుగా గ్రామస్థాయిలో ప్రభుత్వ సేవలు అందిస్తున్న తమ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్నప్ప, చిదానంద, ఫణి. మల్లీ. గోవిందాజటింగాహనుమంతు తదితరులతో పాటు మండలంలోని వీఆర్ఏలు, నామినీలు, మహిళా, పురుష వీఆర్ఏలు పాల్గొన్నారు.

## సింహకోట, ఎర్రకోట గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**కదిరి, సెప్టెంబర్ 18 మనంన్యూస్ :** కదిరి పట్టణంలోని సింహకోట గణేష్, ఎర్రకోట గణేష్ మండపాలను కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో కదిరి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో జీవించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకుంటున్న భక్తులు, నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వ్యర్థ పదార్థాలతో కళాఖండాలు

**ధర్మవరం, సెప్టెంబరు 18,మనంన్యూస్ :** స్వచ్ఛతా హిసేవా కార్యక్రమంలో భాగంగా 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమాన్ని సూర్య స్కూల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వ్యర్థ పదార్థాలను వినూత్నంగా వినియోగిస్తూ వివిధ కళాఖండాలను రూపొందించారు. వ్యర్థ పదార్థాలతో తయారు చేసిన కళాకృతుల ద్వారా పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు అవగాహన కల్పించారు. ఉపయోగించిన వస్తువులను పడేయకుండావాటినిపునర్వినియోగించేసుకోవచ్చనేసందేశాన్ని తమ సృజనాత్మకతతో చాటిచెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ వై. నరేంద్రబాబు విద్యార్థులను అభినందించారు. పాఠశాల స్థాయి నుంచే పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలోపాఠశాలవిద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు రూపొందించిన కళాఖండాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



# ఏం మాయ చేసారు స్వామి..!



- పింఛన్ కోసం పరుగులు.. గడువు ముగిశాక ధ్రువీకరణ పత్రాలు
- ఆఖరి రోజు దరఖాస్తులు స్వీకరించి.. సాయంత్రం మంజూరు పత్రాలు
- సచివాలయానికి వెళ్లేసరికి తాళాలు.. చేనేత కార్మికుల ఆవేదన
- అధికారుల నిర్లక్ష్యంపై నేతన్నల మండిపాటు

**ధర్మవరం, సెప్టెంబరు 18, మనంన్యూస్ :** చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన కార్మికులకు చేదు అనుభవం ఎదురైందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి రోజు శుక్రవారం కావడంతో హ్యాండ్లూమ్ క్లస్టర్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తులు సమర్పించినప్పటికీ.. గడువు సమయం ముగిసిన తర్వాత ధ్రువీకరణ, మంజూరు పత్రాలు అందించడంతో ప్రయోజనం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ధర్మవరం మార్కెట్‌యార్డు సమీపంలోని క్లస్టర్ హ్యాండ్లూమ్ కార్యాలయంలో శుక్రవారం చేనేత కార్మికుల నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు వారు తెలిపారు. అయితే సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో సంబంధిత అధికారులు మంజూరు పత్రాలు అందించారని, వాటిని తీసుకుని సచివాలయంలో దరఖాస్తు చేసుకునేందుకు వెళ్లేసరికి కార్యాలయానికి తాళాలు వేసి ఉన్నాయని కార్మికులు వాపోయారు. గడువు ముగిశాక పత్రాలు ఇస్తే ఎలా? ప్రభుత్వ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు చివరి తేదీలో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించినప్పటికీ, అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సమయానికి అందించకపోవడంతో తాము నష్టపోయామని చేనేత కార్మికులు ఆరోపిస్తున్నారు. ముందుగానే ప్రక్రియను పూర్తి చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని పేర్కొంటున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా పింఛన్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని చెబుతున్నారు. అరే.. పాలన ఇదేనా?'చేనేత కార్మికులు మంత్రి సత్యకుమార్ యాదవ్ పాలనపై ప్రశ్నలు సంధిస్తున్నారు. సంక్షేమ పథకాల అమలులో అధికారులు సమయపాలన పాటించకపోతే అర్హులైన లబ్ధిదారులు ఎలా ప్రయోజనం పొందుతారని నిలదీస్తున్నారు. గతంలో 'నేతన్న సేవ' కార్యక్రమంలో అన్యాయం జరిగిందని ఆరోపిస్తున్న పలువురు.. కనీసం చేనేత పింఛన్ మంజూరు లోనైనా న్యాయం జరుగుతుందని ఆశించామని, ఇప్పుడు కూడా తమకు అన్యాయం జరిగిందని వివిధ చేనేత సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. బాధ్యత ఎవరిది? అర్హత ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పింఛన్ అందకపోతే అందుకు బాధ్యతఎవరువహిస్తారనికార్మికులు ప్రశ్నిస్తున్నారు. చివరి రోజు వరకు దరఖాస్తుల ప్రక్రియను కొనసాగించినప్పుడు, సంబంధిత ధ్రువీకరణ పత్రాలు, తదుపరి దరఖాస్తు ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాల్సి ఉందని అంటున్నారు. చేనేత కార్మికుల జీవనోపాధి ఇప్పటికే అనేక ఇబ్బందులతో కొనసాగుతోందని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం అందించే పింఛన్ కూడా అందకపోతే వారి పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్న ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి, చివరి రోజు దరఖాస్తు చేసుకున్న అర్హులైన చేనేత కార్మికులకు న్యాయం చేయడంతో పాటు, పత్రాలు ఆలస్యంగా అందించిన పరిస్థితులపైవిచారణచేపట్టాలని కార్మికులు కోరుతున్నారు.

## ఎస్ఎస్ ట్యాంకుకు గండి.. మట్టిపాలైన రైతుల పంటలు

రూ.3 లక్షల నష్టం.. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆదుకోవాలని రైతుల ఆవేదన

**డి. హీరేహాళ్, సెప్టెంబర్ 18 మనంన్యూస్:** మండల పరిధిలోని గొడసల పల్లి గ్రామంలోని ఎస్ఎస్ ట్యాంకుకు గండి పడటంతో భారీగా మట్టి వరి పొలాల్లోకి చేరి పంట పూర్తిగా దెబ్బతిన్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గొడసల పల్లికి చెందిన రైతులు చిన్న నాగేంద్ర, పెద్ద నాగేంద్రకు చెందిన 12 ఎకరాల వరి పంట మట్టిలో కూరుకుపోవడంతో సుమారు రూ.3 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంట పెట్టుబడులు పెట్టి నా సమయంలో మట్టిపాలవడంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు వాపోయారు. పంటపై పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించి, నష్టాన్ని అంచనా వేయాలని రైతులు కోరారు. ప్రజాప్రతినిధులు కూడా స్పందించి ప్రభుత్వ పరంగా తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకునితమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.





## గణేష్ ఉత్సవాల్లో నిబంధనలను ఉల్లంగిస్తే మాత్రం చర్యలు తప్పవు

వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకుల సమావేశంలో రూరల్ సీఐ రాజ్ కుమార్



**మడకశిర, సెప్టెంబర్ 18,మనంన్యూస్:** మడకశిర పట్టణం, రూరల్ పరిధిలో గణేష్ ఉత్సవాల్లో ఎవరైనా, ఎక్కడైనా నిబంధనలను ఉల్లంగిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని రూరల్ సీఐ ఎ. రాజ్ కుమార్ తెలిపారు. మడకశిర పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో శుక్రవారం సీఐతో పాటు స్థానిక ఎస్ఐ కృష్ణారెడ్డితో కలసి వినాయక ఉత్సవ కమిటి నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా సీఐ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల్లో, ఊరేగింపులో డిజెలను 75డి బిలకు మించి, రాత్రి 10గంటలపై ఉపయోగించకూడదన్నారు. ఏదిఏమైనను నిబంధనలను అతిక్రమిస్తే మాత్రం చట్ట రీత్యా చర్యలు తప్పవని సీఐ తెలిపారు. ఉత్సవాలను భక్తిభావాలతో ప్రశాంతంగా నిర్వహించు కోవాల్సి ందిగా సీఐ, ఎస్ఐలు కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటి నిర్వాహకులు,సభ్యులు తదితరులు హాజరయ్యారు.

## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ సీట్లు పెంచాలి



**ధర్మవరం, సెప్టెంబరు 18 మనంన్యూస్ :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ధర్మవరం మున్సిపాలిటీలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ సీట్ల సంఖ్య పెంచాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్యకు వినతిపత్రం సమర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. గతంలో ధర్మవరం మున్సిపాలిటీలో 32 వార్డులు ఉన్న సమయంలో ఎస్సీలకు రెండు, ఎస్టీలకు ఒక వార్డు చొప్పున రిజర్వేషన్ కల్పించారని పేర్కొన్నారు. అనంతరం వార్డుల సంఖ్య 40కి పెరిగినప్పటికీ రిజర్వేషన్ సీట్ల సంఖ్య పెంచలేదన్నారు. ప్రస్తుతం ధర్మవరం మున్సిపాలిటీ గ్రేడ్–1 స్థాయికి చేరడంతోపాటు వార్డుల సంఖ్య 48కి పెరిగిందని తెలిపారు. జనాభా, వార్డుల సంఖ్యకు అనుగుణంగా ఎస్సీలకు ఐదు, ఎస్టీలకు మూడు రిజర్వేషన్ స్థానాలు కల్పించాలని వారు కమిషనర్‌నుకోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేవరకొండ రమేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎం. చౌడప్ప, ఎస్సీసెల్‌రూరల్అధ్యక్షుడు కుసుతూరు గోపాల్, బత్తుల నాగార్జున, పి. కుళ్లాయప్ప, పి. శ్రీనివాసులు, సాకేవెంకటేష్, నామాల రామాంజినేయులు, వెంకటరమణస్వామి పాల్గొన్నారు.

## ఎచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కల్పించిన జనజగృతి ప్రతినిధి

విద్యార్థులకు అవగాహనా కల్పిస్తున్న సంస్థ ప్రతినిధి శ్రీనివాస్



**తనకళ్ళు, సెప్టెంబర్ 18 మనంన్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, జన జాగృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల,సీ జి ప్రాజెక్ట్, తనకల్లు నందు ఐఈసీ కాంపెయిన్ ఆన్ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై, టీబీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిఎలావస్తుంది, ఎలావ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017,ఆర్ట్ మందులు,ఏపి ఎస్ ఏ సీ ఎస్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ ,అలానే చెడు వ్యసనాలకు, డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలు చెబుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇ కార్యక్రమం లో గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల,సీ .జి ప్రాజెక్ట్, తనకల్లు ప్రిసిపల్ సాదియా సమ్రీయా, వైస్ ప్రిన్సిపాల్ మాబు,బాబు ఉపాధ్యాయులు ,జన జాగృతి కదిరి - ప్రాజెక్ట్ మేనేజర్ ఇ.శ్రీనివాసలు ఓఆర్ డబ్ల్యూ రమాదేవి పి ఈఎస్ ఆసియా, జాన్సీ పాల్గొన్నారు.



## వడ్డెర్ల సమస్యల పరిష్కారం, అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తాం

- రాష్ట్ర అధ్యక్షుడు దేవళ్ళ మురళి
- నూతన వడ్డెర సంఘం రాష్ట్ర కార్యాలయం ప్రారంభం

**అనంతపురం, సెప్టెంబర్ 18 మనంన్యూస్** : నగరంలోని చాపల మార్కెట్ సమీపంలో నూతన వడ్డెర సంఘం రాష్ట్ర కార్యాలయాన్ని రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షుడు దేవళ్ళ మురళి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించినకార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా దేవళ్ళ మురళి మాట్లాడుతూ.. వడ్డెర్ల సమస్యల పరిష్కారం, సామాజిక, ఆర్థిక అభ్యున్నతి కోసం సంఘం కృషి చేస్తుందని తెలిపారు. వడ్డెర కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా, వారి హక్కులు, ఉపాధి అవకాశాలు, విద్యా,ఆర్థిక అభివృద్ధి అంశాలపై సంఘం తరఫున కృషి చేస్తామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వడ్డెర్ల సంక్షేమం కోసం తీసుకున్న చర్యలు,ప్రభుత్వం విడుదల చేసిన జీవోలు, రాయితీలు, ఉపాధి అవకాశాలను వడ్డెర సంఘం నాయకులు వివరించారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలుచేరేలా అవగాహనకల్పించి,ప్రభుత్వదృష్టికిసమస్యలను తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుం తకల్లు ముంచామి, గుంతకల్లు నియోజకవర్గ అధ్య క్షుడు వడ్డే రామాంజనేయులు, జిల్లాకార్యదర్శిపాండమీదపల్లి నెట్టికంటి,సింగనమల నియోజక వర్గ అధ్యక్షుడు పేట రవీంద్ర, గార్లదిన్నె మండల అధ్యక్షుడు వడ్డే రాజు, మండల అధ్యక్షుడు మున్సిపాలిప్పచంద్రబాబునాయుడు,కొట్టాల్ వెంకట రాముడు,చిరంజీవి, ఉజ్జినప్ప,శంకర్ రెడ్డి, లక్ష్మీదేవి, వడ్డీ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.




## ఇద్దరు పేకాట జూదరులు అరెస్ట్

- రూ 80వేలు 2సెల్ ఫోన్లు రాయల్ ఎంఫిల్డ్ బుల్లెట్ ద్విచక్ర వాహన స్వాధీనం
- ఎస్ఐ కృష్ణారెడ్డి

**మడకశిర, సెప్టెంబర్ 18,మనం న్యూస్:** మడకశిర పోలీసు స్టేషన్ పరిధిలో పేకాట జూదం నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి నుండి రూ 80వేలు నగదు, 2మొబైల్ ఫోన్లు, రాయల్ ఎన్ఫిల్డ్ బుల్లెట్ ద్విచక్ర వాహనంలను స్వాధీనం చేసుకున్నట్లు మడకశిర అర్బన్ పోలిస్టేషన్ ఎస్ఐ ఎంవి కృష్ణరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరులతో అయన మాట్లాడుతూ మడకశిర యు పి ఎస్ సి ఆర్.నంబర్.110/2026 యు/ఎస్ 112(2) బి ఎన్ఎస్ కేసు దర్యాప్తులో భాగంగా,గురువారం తేదీన అందిన సమాచారం మేరకు ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది అగ్రంపల్లి గ్రామంలోని ఓవర్ హెడ్ ట్యాంక్ సమీపంలో, కోడికొండ-శిర ఎన్ఎచ్ -544ఈ వద్ద తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సమయంలో పోలీసులను గమనించిన ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్‌ను అక్కడే వదిలి పారిపోవడానికి ప్రయత్నిం చగా, పోలీసులు వారిని వెంబడించి అదుపులోకి తీసు కున్నామన్నారు. విచారణలో వారు ఎం. అభిలాష్, వయస్సు 26 సంవత్సరాలు, తండ్రి చిన్న నరసింహులు, అగ్రంపల్లి గ్రామం. బోరెడ్డపల్లి రామాం



జినేయులు, వయస్సు 50 సంవత్సరాలు, తండ్రి నాగరాజు, కల్లుమర్రి గ్రామంగా గుర్తించి నట్లు అయన తెలిపారు.దర్యాప్తులో భాగంగా నిందితులు గతంలో పలువురు వ్యక్తుల నుండి ఒక్కొక్కరి వద్ద రూ వెయ్యి చొప్పున డబ్బులు వసూలు చేసి పేకాట నిర్వహించినట్లు వెల్లడించి నట్లు మహాజరునామా లోనమోదు చేయబడిం దన్నారు. 02.09.2026న అగ్రంపల్లి గ్రామ పొలాలలో "లోపల బయట" (మంగపత్తా) జూదం నిర్వహించిన సందర్భంలో కొంతమందిని పోలీసులు పట్టుకోగా, మరికొందరు అక్కడి నుండి పారిపోయిన విషయం తెల్సిందేనన్నారు. అదేవిధంగా, 17.09.2026న పేకాట నిర్వహిం చేందుకు డబ్బులు వసూలు చేసి, మోటార్ సైకిల్‌పై అగ్రంపల్లి ఓవర్ హెడ్ ట్యాంక్ వద్దకు వచ్చిన సమయంలో పోలీసులు వారిని అదుపులోకితీసుకున్నట్లు అయన తెలిపారు. నిందితులను సోదా చేయగా ఎం. అభిలాష్ వద్ద రూ.45వేలునగదు, ఒక మొబైల్ ఫోన్, బోరెడ్డపల్లి రామాం జినేయులు వద్ద రూ.35,వేలు నగదు ఒక మొబైల్ ఫోన్ లభించాయన్నారు. అదనంగా, పేకాట నిర్వహణకు ఉపయోగించిన రాయల్ ఎంఫిల్డ్ క్లాసిక్ 350, రిజిస్ట్రేషన్ నంబర్ ఏపీ 40 జేఎన్ 0615 మోటార్ సైకిల్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నామన్నారు. మొత్తంగా రూ. 80వేలు నగదు, రెండు మొబైల్ ఫోన్లు మరియు ఒక రాయల్ ఎంఫిల్డ్ క్లాసిక్ 350 మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని, ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టామన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మడకశిర పోలీసులు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా, ఎవరైనా చట్టవిరుద్ధమైన పేకాట, జూద కార్యకలాపాలకు పాల్పడుతుంటే పక్కా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాల్సిందిగా ఎస్ఐ కృష్ణరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలలను పనిలో పెట్టుకుంటే కటకటాలపాలే..!

- బాలకార్మిక వ్యవస్థ నేరం
- అలాంటి వ్యవస్థను ప్రోత్సహించేవారిపై కఠిన చర్యలు
- బాలకార్మిక నిరోధక కమిటీ హెచ్చరిక
- టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో ముమ్మర తనఖీలు



**చిలమత్తూరు, సెప్టెంబర్ 18, మనంన్యూస్** : బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహించేవారిపై కఠిన చర్యలు తప్పవని బాలకార్మిక నిర్మూలనా కమిటీ హెచ్చరించింది. టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం కొడికొండ చెక్ పోస్ట్ పరిసర ప్రాంతంలో ముమ్మర తనిఖీలు నిర్వహించింది. బాలకార్మిక నిరోధక టాస్క్ ఫోర్స్ కమిటీలో సహాయ కార్మిక కమిషనర్ శ్రీ సూర్యనారాయణ, హిందూపురం సర్కిల్ వన్ లేబర్ ఆఫీసర్ రమణారెడ్డి, ధర్మవరం సహాయ కార్మిక అధికారి నరేష్ కుమార్, చిలమత్తూరు సబ్ఇన్స్పెక్టర్శ్రీధర్ ఉన్నారు. ఈ తనిఖీలలో భాగంగా కొడికొండ చెక్ పోస్ట్, కొడికొండ గ్రామ పరిధిలో ఉన్న దుకాణాలు , బేకరీలు, హోటల్ రెస్టారెంట్లు మరియు డాబాలు తో పాటు, గ్రానైట్ ఇండస్ట్రీలుయందుకూడా తనిఖీలు నిర్వహించారు.





అయితే ఈ తనిఖీలలో ఎలాంటి బాల కార్మికులు గుర్తించలేదని కమిటీ తేల్చింది. మరోవైపు దుకాణదారులకు, యజమానులకు బాల కార్మిక వ్యవస్థపై టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది మరియు ఎన్జీవో సభ్యులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో తులాభారం వినాయకుడి నిమజ్జనం

- కుంకుమలు చల్లుకోకుండా..క్రమశిక్షణతో భక్తుల ఊరేగింపు
- వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా గణనాథుడి తరలింపు
- రూ.60వేలకు లడ్డూ దక్కించుకున్న కృష్ణాపురం జమీర్ తనయుడు

**ధర్మవరం, సెప్టెంబరు 18, మనంన్యూస్** : భక్తి భావం వెల్లివిరిసింది.. ఆధ్యాత్మిక వాతావరణం అలరించింది.. ఎలాంటి హడావుడి, అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా సాగిన వినాయక నిమజ్జన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. ధర్మవరం పట్టణంలోని మార్కెట్ వీధిలో కొలువుదీరిన తులాభారం వినాయకుడికి కృష్ణాపురం జమీర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శుక్రవారం నిమజ్జనానికి తరలించారు. వినాయకుడిని నిమజ్జనానికి తీసుకెళ్లే సమయంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో గణనాథుడిని ఊరేగించారు. ఎక్కడా కుంకుమలు చల్లుకోకుండా, ప్రశాంత వాతావరణంలో క్రమశిక్షణతో





సాగిన ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.రూ.60 వేలకు లడ్డూ వేలం...తులాభారం వినాయకుడి లడ్డూకు నిర్వహించిన వేలంపాటలో కృష్ణాపురం జమీర్ తనయుడు షాకింష రూ.60 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. లడ్డూ వేలంపాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొనడంతో సందడి నెలకొంది.భక్తి.. క్రమశిక్షణ.. వైభవం...సాధారణంగా నిమజ్జన ఊరేగింపుల్లో కనిపించే హడావుడికి భిన్నంగా.. ఎలాంటి కుంకుమలు చల్లుకోకుండా, ప్రశాంత వాతావరణంలో భక్తులు ముందుకు సాగడం విశేషంగా నిలిచింది. వాయిద్యాల మోతల మధ్య గణనాథుడి ఊరేగింపు అంగరంగ వైభవంగా సాగింది.పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నప్పటికీ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా సాగడంతో నిర్వాహకులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు.'భక్తి ఉంటే హడావుడి అవసరం లేదు.. క్రమశిక్షణతోనూ గణనాథుడికి ఘన వీడ్కోలు పలకవచ్చు' అన్న సందేశాన్ని ఈ నిమజ్జన వేడుక చాటిచెప్పింది.

# గరిడి గణపతికి ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలు

**– కల్యాణోత్సవం -- ప్రత్యేక హోమాలు**
**-- నిత్యాన్న ప్రసాదాల పంపిణీ**




**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 18.** స్థానిక పట్టణంలోని రైల్వే రోడ్డులో ప్రతి ఏడాది వినాయక చవితి పండుగ సమయంలో పూజలకు నోచుకుంటున్న గరిడి గణపతికి ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలు జరుపుకుంటున్నారని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కంచి కామాక్షి, సాదుశెట్టి సంఘం ఆధ్వర్యంలో మొట్ట మొదటి సారిగా 1976 వ సంవత్సరంలో ఉత్సవ కమిటినీ ఏర్పాటు చేసి చిన్న గణేషుని విగ్రహాన్ని నెలకొల్పి కొలువుకు వుంచడం జరిగిందని అలా తొలి వార్షికోత్సవాన్ని పూర్తి చేశామని శుక్రవారం కమిటి సభ్యులు పేర్కొన్నారు. ఆ కమిటిలో స్వర్గీయ జె.ఈ వెంకటస్వామి, బ్యాంక్ శివకుమార్, రాజశేఖర్, సుధా, నర్సోజీరావు, టి రాజు, శేఖర్ చౌడప్ప, సాయి తదితరులు సభ్యులుగా వున్నామని శివకుమార్ పేర్కొన్నారు. 1981 లో ఐదవ ఏడాది పంచముఖి గణపతిని ఏర్పాటు చేసి పంచమ వార్షికోత్సవం హిందూపురం పట్టణ ప్రజల ద్వారా ఉత్సవాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అప్పటి నుండి ఇదే రైల్వే రోడ్డులో వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత ఏడాది భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని స్వర్ణోత్సవ వేడుకలలో భాగంగా పూజలు చేస్తున్నామన్నారు. వినాయక చవితి రోజులలో ప్రతి రోజు సాయంత్రం బుఱ్ఱ కథలు, కూచిపూడి నాట్యం, నాటికలు. ఆర్కెస్ట్రాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కమిటి సభ్యులు పేర్కొన్నారు. స్వర్ణోత్సవ ఉత్సవాల సందర్భంగా లోక రక్షణ కోసం కల్యాణోత్సవం, పాడి పంటలు సమృద్ధిగా పొందటానికి ,సమాజం సుభిక్షంగా ఉండటానికి హోమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం, సాయత్రం భక్తాదులకు అన్న ప్రసాదాల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇది ఇంతటితో ఆగకుండా పుర ప్రజల సహకారంతో యువత ముందుకు వచ్చి రాబోవు రోజుల్లో కూడా గరడి గణపతికి పూజలు కొనసాగిస్తున్నామని కమిటీ అధ్యక్షులు జే వి.వేణుగోపాల్, యువతకు ప్రాధాన్యతను ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రస్తుత కమిటీ అధ్యక్షుడు జే.ఎస్.అనిల్ కుమార్,జిబి మంజునాథ్ ,ప్లేట్ల వెంకటేశ్,రమేష్ బాబు, మారుతి ,వెంకీ, శంకర్ ,బాల, ఎన్.సి రాజు ,శ్యామ్ తదితర కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ నెల 20 న లడ్డు ప్రసాదం వేలం పాట వేసిన తర్వాత గరడి గణపతిని పట్టణ పుర వీధుల గుండా ఊరేగించి ఆఖరి క్షణంలో గుడ్డం కోనేరులో నిమజ్జనం చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## హిందూపురానికి గొప్ప క్రీడా సంస్కృతి ఉంది

**క్రీడా వనరులను సద్వినియోగం చేసుకోవాలి – మచ్చా రామలింగారెడ్డి**



**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 18.** గ్రామీణ ప్రాంతాల్లోని వర్ధమాన క్రికెట్ ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించేందుకు రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) ఆధ్వర్యంలో 'రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్' ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ ఎంపిక పోటీలకు మొత్తం 86 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీటీ క్రికెట్ డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్ మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రికెట్ ప్రతిభను వెలికితీసి, వారికి మెరుగైన శిక్షణ అందించేందుకు ఆర్డీటీ కృషి చేస్తోందన్నారు.



అనంతపురంలో శిక్షణ శిబిరాలు, క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహిస్తూ క్రీడాకారుల నైపుణ్యాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. క్రీడాకారులు అందుబాటులో ఉన్న వసతులను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. హిందూపురానికి గొప్ప క్రీడా చరిత్ర ఉందని, గతంలో ఇక్కడ పలు అంతర్రాష్ట్ర క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించినట్లు హెచ్‌సీఏ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ బి.ఎస్. విద్యాసాగర్ తెలిపారు. 1961, 1989 సంవత్సరాల్లో జరిగిన మ్యాచ్‌ల్లో రాహుల్ ద్రవిడ్, ఆశిష్ కపూర్ వంటి ప్రముఖ ఆటగాళ్లు హిందూపురంలో ఆడారని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ఆర్డీటీ నిర్వహిస్తున్న టాలెంట్ హంట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌సీఏ కార్యదర్శి దీపక్, బీసీసీఐ అంపైర్ అన్సార్ ఖాన్, ఆర్డీటీ ఏపీసీ జయచంద్రారెడ్డి, సీనియర్ ఆటగాళ్లు బాబ్జీ, భాస్కర్, సెలెక్టర్లు సి. వెంకటేష్, యోగానంద, విజయ్ రాజు, ఆర్డీటీ కోఆర్డినేటర్ ప్రవీణ్, కోచ్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమైంది.

## మద్యం దుకాణాల లైసెన్స్‌ల రెన్యువల్‌కు మరో రెండు రోజులే

**– గడువులోగా ప్రక్రియ పూర్తి చేసుకోవాలి..**
**ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఉమాదేవి**



**గుత్తి, సెప్టెంబర్ 18 ( మనం న్యూస్ )**
మద్యం దుకాణాల లైసెన్స్‌ల రెన్యువల్‌కు మరో రెండు రోజుల గడువు మాత్రమే మిగిలి ఉందని, లైసెన్స్‌దారులు నిర్ణీత గడువులోగా రెన్యువల్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని గుత్తి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఉమాదేవి సూచించారు. 2026--27 సంవత్సరానికి సంబంధించి గుత్తి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మద్యం దుకాణాల లైసెన్స్‌దారులతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెన్యువల్‌కు సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తు విధానం, అవసరమైన పత్రాలు, ఫీజుల చెల్లింపులు, దరఖాస్తు సమర్పణ ప్రక్రియపై లైసెన్స్‌దారులకు అవగాహన కల్పించారు. ఏపీ ఎస్ బి సి ఎల్ పోర్టల్‌లో ప్రస్తుత లాగిన్ వివరాలతో ప్రవేశించి, రిటైలర్ రెన్యువల్ అప్లికేషన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిబంధనలు, అండర్‌టేకింగ్‌లను అంగీకరించి, సంబంధిత ప్రభుత్వ లెవీలు చెల్లించడంతోపాటు చలానా కాపీలను అప్‌లోడ్ చేయాలని తెలిపారు. అనంతరం అవసరమైన ఫారాలను పూర్తి చేసి, సంతకం చేసిన పత్రాలతో దరఖాస్తును సమర్పించాలని వివరించారు. రూ.77.33 లక్షల రెన్యువల్ ఫీజులు గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని ఐదు మద్యం దుకాణాలకు 38 శాతం రెన్యువల్ ఫీజు కింద రూ.22.99 లక్షలు, పామిడి మండలంలోని మూడు దుకాణాలకు రూ.27.17 లక్షలు, యాడికి మండలంలోని నాలుగు దుకాణాలకు రూ.27.17 లక్షలు చెల్లించాల్సి ఉందని సమావేశంలో వివరించారు. జనాభా శ్రేణి ఆధారంగా రెన్యువల్ ఫీజులు నిర్ణయించబడినట్లు తెలిపారు. రిజర్వుడ్ కేటగిరీకి సంబంధించి రూ.11.51 లక్షల రెన్యువల్ ఫీజు మొత్తాన్ని కూడా పేర్కొన్నారు. సెప్టెంబర్ 22 నుంచి తదుపరి ప్రక్రియఇప్పటికే రెన్యువల్ చేసుకోని మిగిలిన మద్యం దుకాణాలను సెప్టెంబర్ 22, 2026 నుంచి నోటిఫికేషన్ ద్వారా తదుపరి టెండర్ లేదా దరఖాస్తు ప్రక్రియలోకి తీసుకురానున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. రెన్యువల్‌కు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో లైసెన్స్‌దారులు ఎలాంటి ఆలస్యం చేయకుండా తమ దరఖాస్తులను పూర్తి చేయాలని ఇన్‌స్పెక్టర్ ఉమాదేవి స్పష్టం చేశారు. ప్రభుత్వం కల్పించిన రెన్యువల్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు



## వినాయకునికి ఘన వీడ్కోలు

**నార్పల:సెప్టెంబర్ 18మనం న్యూస్** మండల కేంద్రంలోని చైతన్య కాలనీ నందు కొలువైన వినాయకునికి శుక్రవారం రోజున ఘనంగా నిమజ్జనానికి తరలించారు. భక్తాదుల చేత విశేష పూజలందుకున్న విఘ్నేశ్వరుడు భక్తాదుల మధ్య నిమజ్జనానికి తరలి వెళ్లాడు. నిర్వాకులు,, సుబ్బు, శంకర, భాస్కర, పులి రాజు, నాగేంద్ర, వెంకట్ రాముడు, శ్రీనివాసులు లోకేష్, అఖిల్ భక్తాదులకు భోజన సదుపాయం కల్పించారు. వినాయక పర్వ దినం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను వైభవోపేతంగా నిర్వహించారు. వినాయకుని బ్రహ్మోత్సవానికి భక్తాదులు భారీగా తరలివచ్చారు.





## వైభవంగా గణపతి కల్యాణోత్సవం

**జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే పి ఏ లు వీరయ్య బాలాజీ హాజరు.**

**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 18.** హిందూపురం పట్టణం లేపాక్షి రోడ్డు డి.బి. కాలనీలో వెలసిన శ్రీ వల్లభ గణపతి ఆలయంలో నిర్వహించిన శ్రీ వల్లభ గణపతి కల్యాణోత్సవ మహోత్సవంలో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్,రైల్వే రోడ్డులో గరడి గణపతి పూజలలో స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య బాలాజీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అర్చకులు, నిర్వాహకులు జిల్లా కలెక్టర్ పూర్ణకుంభంతో సాదర స్వాగతం పలికారు. అలాగే గరడి గణపతి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య బాలాజీలకు శాలువాలతో సన్మానం చేసి ప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జె వి వేణు గోపాల్, గరడి గణపతి కమిటీ సభ్యులు జె.ఎస్.అనిల్ కుమార్, మంగేష్, బాచి, లక్ష్మీ ప్రసాద్, సుమంత్, మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున,హిందూపురం తహశీల్దార్ వెంకటేశు,ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కల్యాణోత్సవాన్ని తిలకించారు.

## మున్సిపల్ కార్యాలయానికి కంప్యూటర్ వితరణ



**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 18.** హిందూపురం మున్సిపల్ కార్యాలయానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అబూబకర్ శుక్రవారం కంప్యూటర్‌ను అందజేశారు. ఈ కంప్యూటర్‌ను మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, చంద్ర మోహన్, టిపివో అబ్దుల్ సత్తార్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పాలపాటి దిన్నె ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ రమాదేవి



**నల్లచెరువు, సెప్టెంబరు 18 మనం న్యూస్:** మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ పాలపాటి దిన్నె ఆంజనేయస్వామిని గవర్నర్ కోటాలో ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన డి. రమాదేవి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్సీ దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఎమ్మెల్సీ దంపతులను దుశ్శాలువాతో సత్కరించి, స్వామివారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆనంద్, ఉత్తన్న, రామంజి, శంకర, ఇంతి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ నేతాజీ స్కూల్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం

**– చాక్లెట్ వినాయకుడు, లడ్డూ పంపిణీ,**
**అన్నదానంతో వేడుకలు**



**నార్పల:సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** శ్రీ నేతాజీ హై స్కూల్‌లో వినాయక చవితి వేడుకల్లో భాగంగా రూపొందించిన చాక్లెట్ వినాయకుడి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, సృజనాత్మకత, సేవాభావాన్ని విద్యార్థుల్లో పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ విగ్రహాన్ని రూపొందించారు. కార్యక్రమంలో భాగంగా వినాయకుడి లడ్డూ కార్యక్రమాన్ని నిర్వహించారు. కరస్పాండెంట్ శ్రీనివాసులు రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, ఉమాదేవి మేడమ్, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం లడ్డూను విద్యార్థులు, ఉపాధ్యాయులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఐక్యత, పంచుకునే మనస్తత్వం, దాతృత్వ భావనలను పెంపొందించారు. నిమజ్జనాన్ని పురస్కరించుకుని విద్యార్థులందరికీ అన్నదానం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చాక్లెట్ వినాయకుడి నుంచి సేకరించిన చాక్లెట్లను విద్యార్థులకు పంచిపెట్టి, వారు తమ తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా పంచుకునేలా చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, వారి కుటుంబాలకు కూడా శుభం కలగాలని ఆకాంక్షిస్తూ యాజమాన్యం విద్యార్థుల ద్వారా చాక్లెట్లను వారి ఇళ్లకు పంపించింది. "విద్య అంటే పుస్తక జ్ఞానం, మార్కులు మాత్రమే కాదు. ఇతరులకు సహాయం చేయడం, పంచుకోవడం, సమాజం పట్ల బాధ్యతగా ఉండటం కూడా విద్యలో భాగమే" అని పాఠశాల డైరెక్టర్ మిస్టర్ తేజోవంత రెడ్డి తెలిపారు. విద్యార్థులను సంస్కారం, సేవాభావం, నాయకత్వ లక్షణాలు, సామాజిక స్పృహ కలిగిన మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే పాఠశాల లక్ష్యమని యాజమాన్యం పేర్కొంది. కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభించింది.

# కోట్ల విలువైన వైద్యం.. ఒక్క రూపాయి ఖర్చు లేదు

**–పుట్టపర్తి, బెంగళూరు సత్యసాయి ఆసుపత్రుల్లో**
**గుండె నుంచి మెదడు వరకు.. వైద్య సేవలు ఉచితం**
**– వైద్యానికి డబ్బు అడ్డంకి కాకూడదనే సంకల్పం.. సత్యసాయి ఆసుపత్రులు**



**పుట్టపర్తి, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** వైద్యం అంటే భారీ ఖర్చులు.. ఆపరేషన్ అంటే లక్షలు, కోట్ల రూపాయల భారం అనే ఆలోచనకు భిన్నంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ శ్రీ సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయర్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రులు ప్రత్యేక గుర్తింపు పొందుతున్నాయి. పుట్టపర్తి ప్రశాంతిగ్రామం, బెంగళూరు వైట్‌ఫీల్డ్‌లోని సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో అర్హత ఉన్న రోగులకు సంప్రదింపులు, వైద్య పరీక్షలు, చికిత్స, శస్త్రచికిత్సలు, మందులు, ఆసుపత్రి సేవలు ఉచితంగా అందిస్తున్నట్లు ఆసుపత్రి అధికారిక సమాచారం పేర్కొంటోంది. ఆసుపత్రుల్లో బిల్లింగ్ కౌంటర్ కూడా లేదని వెల్లడించింది. పుట్టపర్తి ప్రశాంతిగ్రామంలోని ఆసుపత్రిని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 1991 నవంబర్ 22న ప్రారంభించారు. 300 పడకల సామర్థ్యంతో ఏర్పాటైన ఈ ఆసుపత్రిలో గుండె వైద్యం, గుండె శస్త్రచికిత్స, మూత్రపిండ సంబంధిత వైద్యం, నేత్ర వైద్యం, ఎముకల వైద్యం తదితర ప్రత్యేక వైద్య విభాగాలు ఉన్నాయి. అత్యాధునిక వైద్య సాంకేతికతతో సేవలను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నట్లు ఆసుపత్రి అధికారిక వెబ్‌సైట్ పేర్కొంటోంది.బెంగళూరు వైట్‌ఫీల్డ్‌లోని శ్రీ సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయర్ మెడికల్ సైన్సెస్ 2001లో ప్రారంభమైంది. 333 పడకల సామర్థ్యంతో ఉన్న ఈ ఆసుపత్రిలో గుండె వైద్యం, గుండె శస్త్రచికిత్స, న్యూరాలజీ, న్యూరోసర్జరీ తదితర ప్రత్యేక విభాగాల్లో వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ ఆసుపత్రిలోనూ వైద్య సేవలు పూర్తిగా ఉచితమని, కులం, మతం, ఆర్థిక స్థితి ఆధారంగా ఎలాంటి వివక్ష లేకుండా సేవలు అందించడమే లక్ష్యమని అధికారిక సమాచారం పేర్కొంటోంది. ప్రత్యేకంగా గుండె, మెదడు సంబంధిత క్లిష్టమైన వైద్య సమస్యలకు కూడా ఈ ఆసుపత్రులు సేవలు అందిస్తున్నాయి. వైట్‌ఫీల్డ్ ఆసుపత్రిలో గుండె వైద్యం, గుండె శస్త్రచికిత్స, న్యూరాలజీ, న్యూరోసర్జరీ విభాగాలు ప్రధానంగా పనిచేస్తున్నాయి.అయితే ఈ ఆసుపత్రుల్లో చికిత్స పొందాలనుకునే వారు ముందుగా సంబంధిత ఆసుపత్రిని సంప్రదించి నియామకం, అవసరమైన వైద్య నివేదికలు, గుర్తింపు పత్రాలు, చికిత్సకు సంబంధించిన విధివిధానాలను తెలుసుకోవాలని ఆసుపత్రి అధికారులు సూచిస్తున్నారు. పుట్టపర్తి ఆసుపత్రి అధికారిక సమాచారం ప్రకారం ముందస్తు నియామకం తీసుకున్న తర్వాతే చికిత్స కోసం రావాల్సి ఉంటుంది.డబ్బు చెల్లించే సామర్థ్యంతో సంబంధం లేకుండా నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమం దేశవ్యాప్తంగా అనేక మంది రోగులకు ఉపయోగకరంగా మారుతోంది.

# సింహకోట, ఎర్రకోట గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**కదిరి, సెప్టెంబర్18మనంన్యూస్:–** కదిరి పట్టణంలోని సింహకోట గణేష్, ఎర్రకోట గణేష్ మండపాలను కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
విఘ్నేశ్వరుని ఆశీస్సులతో కదిరి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో జీవించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకుంటున్న భక్తులు, నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి కుందుర్పమ్మ

**–కొండపైన స్వయంభువుగా వెలసిన కుందుర్పమ్మ.**
**–ఆదిశక్తి రూపంలో గిరిపై కొలువైన గ్రామ దేవత.**





**కుందుర్పి, సెప్టెంబర్ 18, మనం న్యూస్ :** భక్తాదులు కుందుర్పి గ్రామ దేవత మూర్తిని కుందుర్పమ్మ, దేవత మూర్తిని భక్తిశ్రద్ధలతో నియమనిష్టితో పూజలు చేసి కొలిచిన అలాంటి భక్తాదులను అమ్మవారు ఆదిశక్తి గొప్ప మహిమాన్వితరాలు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి కొంగు బంగారం గా విరజల్లుతుంది అనడంలో సందేహం లేదు. శుక్రవారం మండల కేంద్రమైన కుందుర్పి గ్రామంలో వెలసిన కుందుర్పి గ్రామ దేవత కుందుర్పమ్మ లు దేవత మూర్తికి భక్తులు ఆధ్వర్యంలో విశేష ప్రత్యేక పూజలును అర్చకులు నేతృత్వంలో నిర్వహించారు. తొలత అమ్మవారికి అర్చకులు వివిధ రకాల పూలమాలలతో పుష్పలంకరణ చేసినారు. అమ్మవారికి ప్రతి మంగళవారం, శుక్రకారం దినాలలో అర్చకులు ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలు చేపట్టేలా కొనసాగుతు వున్నాయి. అమ్మవారును భక్తాదులు దర్శించుకుని తమను చల్లగా దీవించాలని అనుగ్రహం పొంది మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం భక్తాదులకు అర్చకులు తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. ఈ దేవత కొండపైన స్వయంభువుగా వెలసగా కొండ కింద పూర్వీకులు ఆలయంను ప్రతిష్టించి నిర్మించారు. ప్రతి పౌర్ణమికి గిరి హరిత ప్రదక్షిణ కార్యక్రమం చేపట్టుతారు.

# ప్రజా సమస్యల పరిష్కారంకోసమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**– ఎల్ నివో ప్రభానాన్ని ఎదుర్కొనే శక్తి కూటమి ప్రభుత్వానికి ఉంది**
**– వైసీపీ హయాంలో ప్రజా సమస్యలను పట్టించుకోలేదు**



తనకల్లు, సెప్టెంబర్18మనంన్యూస్:–ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుని, అధికారులను సమన్వయం చేసి పరిష్కారం చూపుతున్న కూటమి ప్రభుత్వాన్ని చూసి ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేయడం హాస్యాస్పదమని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజా సమస్యలు పట్టించుకోకుండా పాలన సాగిందని విమర్శించారు. "అప్పుడు ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి ఎవరిని కలవాలో తెలియని పరిస్థితి. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుని, అధికారుల సమక్షంలో పరిష్కారం చూపిస్తున్నాం" అని అన్నారు.
ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతో రైతులు నష్టపోకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతుల కష్టాలు వచ్చిన తర్వాత స్పందించడం కాదు.. ముందుగానే పరిస్థితులను అంచనా వేసి చర్యలు తీసుకోవడమే చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ విధానం అని



పేర్కొన్నారు. "వైసీపీ పాలనలో ప్రజలను గాలికి వదిలేసిన వారు.. ఇప్పుడు ప్రజా సమస్యలపై మాట్లాడటం విడ్డూరంగా ఉంది. ప్రజలకు ఏం చేశారో చెప్పకుండా విమర్శలు చేయడం కాదు.. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలే గమనిస్తున్నారు" అని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రాజకీయాలకు అతీతంగా పనిచేస్తామని, కదిరి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలకన్వీనర్ తోట్లి రెడ్డిశేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు,సీనియర్ నాయకులు బడా రాజారెడ్డి,బుగుడే గోవిందు, అరటికాయల రవి, పీజీ మల్లికార్జున,బడా కోటిరెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు తోట సరోజమ్మ, పక్కిర్ సార్, దస్తగిరి, మాధవరెడ్డి, దినకర్ నాయుడు,వెంకటమల్లు నాయుడు, మాజీ ఎంపీటీసీ మాబాషా, రెడిప్ప రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.అధికారులు ఎంపీడీఓ రామానాయక్, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకు ఏఐటీయూసీ సన్మానం

**పీఎఫ్, ఈఎస్ఐ బకాయిల రికవరీలో కృషికి కృతజ్ఞతలు**



**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 18.**
కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆనంద్‌రాజు, సిద్ధగిరి సురేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్‌రాజు మాట్లాడుతూ.. హిందూపురం మున్సిపాలిటీలో 220 మంది పారిశుద్ధ్య కార్మికులకు సంబంధించి సుమారు రూ.15 లక్షల పీఎఫ్, ఈఎస్ఐ మొత్తాలు గత తొమ్మిదేళ్లుగా చెల్లించలేదని తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పలుమార్లు ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలు నిర్వహించడంతో పాటు కలెక్టర్, ఈఎస్ఐ తిరుపతి, ఆర్‌జేడీ అధికారులకు ఫిర్యాదులు చేసినట్లు పేర్కొన్నారు.ఏఐటీయూసీ చేపట్టిన పోరాటాల ఫలితంగా టీఎల్ఎఫ్ సంస్థ నుంచి సుమారు రూ.10 లక్షల పీఎఫ్, ఈఎస్ఐ బకాయిలను రికవరీ చేయడంలో చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఇందులో భాగంగా ఏఐటీయూసీ యూనియన్‌కు చెందిన 33 మంది కార్మికుల యూఏఎన్ ఖాతాల్లో తొలుత నగదు జమ చేసి, చెల్లింపులకు సంబంధించిన రశీదులు అందించారని చెప్పారు. మరో 60 మంది కార్మికులకు కూడా బకాయిలు చెల్లించడంపై మున్సిపల్ కమిషనర్‌కు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి సహకరించిన అధికారులు, సిబ్బందిని కూడా ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి డి.బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్‌కుమార్, ఏఐవైఎఫ్ నాయకుడు కమల్‌భాష, హిందూపురం తాలూకా కార్యదర్శి మారుతిరెడ్డి, సీనియర్ నాయకులు ఇస్మాయిల్, చలపతి, మున్సిపల్ యూనియన్ నాయకులు ముత్యాలప్ప, వీరప్ప, వనితమ్మ, లక్ష్మీదేవి, లలిత, కమలమ్మ, నవీన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి

**ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్‌కుమార్ డిమాండ్**



**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 18.** వీఆర్‌ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. హిందూపురం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద వివిధ డిమాండ్ల సాధన కోసం వీఆర్‌ఏలు చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. నామినీలుగా కొనసాగుతున్న వీఆర్‌ఏలకు పూర్తిస్థాయి ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వీఆర్‌ఏలకు వీఆర్వో ప్రమోషన్లు కల్పించడంతో పాటు ప్రమోషన్ల కోటాను 30 శాతం నుంచి 70 శాతానికి పెంచాలని కోరారు. వీఆర్‌ఏల జీతాలు పెంచి, పే స్కేల్ అమలు చేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని అన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం వీఆర్‌ఏలు దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నరసప్ప, నరసింహులు, చంద్ర, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# మండల వ్యాప్తంగా వైభవంగా గణనాథుడి నిమజ్జనం

**-ఏకదంతా నమోస్తుతే.. భక్తిశ్రద్ధలతో వేడుకలు -- జై బోలో గణపతి మహారాజ్‌కి జై అంటూ మార్మోగిన వీధులు**
**- లడ్డు వేలం పాటలో తగ్గేదేలే.. అంటూ**
**చౌడేశ్వరి టెంపుల్ వద్ద రూ.1,60,116కుపాగు తోట కేశవ**
**-- రామ శంకరయ్య కాలనీ: రూ.45 వేలకు నాగరాజు..మూల బావి వీధి: రూ.30 వేలకు మంజునాథ్**




**గోరంట్ల, సెప్టెంబర్ 18, మనం న్యూస్+** మండల వ్యాప్తంగా గణనాథుడి నిమజ్జన కార్యక్రమాలు శుక్రవారం వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఐదవ రోజు నిమజ్జనానికి వినాయక సేవా సమితుల నిర్వాహకులు గణనాథుడి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి, పూజలు నిర్వహించిన అనంతరం భారీ ఊరేగింపులతో గంగవడికి తరలించారు. భక్తుల జైజైకారాలు, యువత కేరింతలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, బాణాసంచా పేలుళ్లతో పట్టణం, పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొంది. మండల వ్యాప్తంగా మొత్తం 46 వినాయక విగ్రహాలకు నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించగా.. గోరంట్ల పట్టణంలోని 28 గణేష్ విగ్రహాలు గంగవడిలో నిమజ్జనం అయ్యాయి. వినాయక మండపాల వద్ద ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. వివిధ ప్రాంతాల్లో నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. భారీ ఊరేగింపులతో గణనాథుడిని తరలిస్తుండగా యువత ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. "బై బై బై గణేశా.." అంటూ యువత చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. "జై బోలో గణపతి మహారాజ్‌కి జై.. గణపతి బప్పా మోరియా.." అంటూ భక్తులు చేసిన నినాదాలతో ప్రధాన వీధులు మార్మోగాయి.గోరంట్ల పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూ వేలంపాట పోటాపోటీగా సాగింది. రెడ్డివారి వీధికి చెందిన పాగు తోట కేశవ రూ.1,60,116లకు లడ్డూను దక్కించుకున్నారు. వేలంపాటలో పలువురు పోటీ పడటంతో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. అదేవిధంగా మూల బావి వీధిలో డ్రీమ్ బాయ్స్ వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన లడ్డూ వేలంపాటలో భజంత్రి మంజునాథ్ రూ.30,000లకు లడ్డూను దక్కించుకున్నారు.రామ శంకరయ్య కాలనీలో శ్రీ గౌరీ సుత ఉత్సవ వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన లడ్డూ వేలంపాట కూడా హోరాహోరీగా సాగింది. నువ్వా నేనా అన్నట్లుగా సాగిన వేలంపాటలో ఎం. నాగరాజు రూ.45,000లకు లడ్డూను దక్కించుకున్నారు. వేలంపాట ద్వారా వచ్చిన మొత్తాన్ని గణేష్ ఉత్సవాల నిర్వహణతో పాటు ఇతర సేవా కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గోరంట్ల పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో వినాయక ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మండపం వద్ద నిమజ్జన వేడుకలను పురస్కరించుకుని చేనేత సామాజిక వర్గం నేత, టీడీపీ యువ నాయకుడు నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నిమ్మల శ్రీధర్‌ను ఘనంగా సత్కరించారు.పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వెనుక భాగంలోని నాలుగో వార్డులో ఏర్పాటు చేసిన సిద్ధి వినాయక మండపం వద్ద జరిగిన ప్రత్యేక పూజల్లో మాజీ ఎంపీపీ నిర్మల విద్యాధరణి పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు హిందూ పవిత్ర గ్రంథమైన భగవద్గీతను విద్యాధరణికి అందజేసి ఘనంగా సత్కరించారు.వాసవి టెంపుల్ పార్కింగ్ ప్రాంతంలో ప్రేమ గణేష్ వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించిన అనంతరం భారీ ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు.మండల వ్యాప్తంగా నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా స్థానిక సీఐ బోయ శేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రధాన కూడళ్లు, ఊరేగింపు మార్గాలు, నిమజ్జన ప్రాంతాల్లో పోలీసు సిబ్బందిని మోహరించారు. భక్తులు కూడా క్రమశిక్షణతో వ్యవహరించడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిశాయి.

## తహశీల్దార్ కార్యాలయానికి
# ప్రహరి గోడ నిర్మాణంకు మోక్షం లేనట్టేనా.?

**-22ఏళ్లు గడిచిన నేటికీ కార్యాలయం పునాదుల దాటని పరిస్థితి.**
**-నిధుల కొరతతోనే నిలిచిపోయిన ప్రహరి గోడ.**
**-తాసిల్దార్ భవన సమదాయం 2004లో యంపిడిఓ, తహశీల్దార్ కార్యాలయాలు నిర్మించారు.**
**-ప్రహరీ గోడ నిర్మాణంను గాలికి వదిలేశారు.**
**-ఎన్ని ప్రభుత్వాలు మారిన పట్టించుకునే వారే కరువు**

**కుందుర్పి, సెప్టెంబర్ 18,మనం న్యూస్:** కుందుర్పి తహశీల్దార్ కార్యాలయానికి ప్రహరీ గోడ నిర్మాణంకు మోక్షం లేనట్టేనని మండల ప్రజలు బహిరంగంగా చర్చించుకోవడం కోసమెరుపు. ఈ తాసిల్దార్ కార్యాలయానికి ప్రహరి గోడ నిర్మాణానికి నిధుల కొరత పట్టిపీడిస్తుంది. తద్వారా ఈ కార్యాలయం నిర్మించి 22 ఏళ్ళు గడిచి వెళ్లిన నేటికీ పునాదులకే పరిమితమైన పరిస్థితి నెలకొంది అనడంలో సందేహం లేదు. 2004 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం, ప్రజా సమస్యలను పరిష్కరించడానికి తాసిల్దార్ కార్యాలయం భవన సముదాయం, మండ లాభివృద్ధి కార్యాలయం సముదాయం గుత్తేదారులు నిర్మించారు ఆనాడు. అయితే ఎంపీడీవో కార్యాలయానికి నాలు దిశలు గోడలును విశాలంగా నిర్మించారు. అయితే మండల తాసిల్దార్ కార్యాలయానికి ప్రహరీ గోడలు నిర్మాణం నిర్మించడం నిధుల కొరత అప్పట్లో గాలికి వదిలేసారు. తద్వారా నిదుల కొరతే కారణంగా ప్రహరీగోడలు నిర్మాణం నిలిచిపోయిందని తెలుస్తోంది అని ప్రజలు భావిస్తున్నారు. ఆనాటి నుంచి నేటిదాకా తాసిల్దార్ కార్యాలయానికి పునాదులు వేసి బేసిమట్టం వేసి వదిలివేశారు. ఈ బేసిమట్టం పనుల సైతం దెబ్బతిని నేలమట్టమైన దుస్థితి నెలకొంది. దిన్ని పనులు పునరుద్ధరణ థేద్దామని ఆలోచన కలగకపోవడం హాస్పదంగా ఉంది.ఆనాటి నుంచి ఈనాటి దాకా ఎన్ని ప్రభుత్వాలు మారినా తాసిల్దార్ కార్యాలయం ప్రహరీ గోడ నిర్మాణం పనులు చేపట్టడానికి నిధులు మంజూరు చేయాలని ఏ ప్రభుత్వం కానీ , ప్రజాప్రతినిధులు ,అధికారులు పట్టించుకున్న దాఖలు లేవు అని మండల ప్రజలు విమర్శలు ఉన్నాయి. ఆ కార్యాలయంలో నాలు దిశలో పచ్చని మొక్కలను పెంచి హరితవనం చేయాలనే సంకల్పించారు. అయితే పచ్చని చెట్లకు రక్షణ కవచంగా ఉండాల్సిన ప్రహరి గోడ నిర్మించకపోగా పచ్చని చెట్లను మేకలు, గొర్రెలు పశువులు ముగ జంతువులు చెట్లను కొరికి వేయడంతో చెట్లు మెలచలేదు. చెట్లను నాలు దిశలో పెట్టగా కేవలం దక్షిణ దిశగా మాత్రమే చెట్లు పెరగడం జరిగింది. అదే ఎంపీడీవో కార్యాలయంలో అప్పట్లోనే ప్రహరీ గోడ నిర్మించగా పచ్చని చెట్లు నాలు దిశలులో పరడెల్లుతున్నాయి అని అనడంలో సందేహం లేదు. అంతేకాకుండా ఆ కార్యాలయంలో రాత్రి సమయంలో రెవెన్యూ కార్యాలయం క్షేత్రస్థాయి రెవిన్యూ సిబ్బంది కాపులా రక్షణగా నిద్రించాలన్న అక్కడ పుట్టలో వెలసడంతో విష సర్పాలు, పాములు సంచరిస్తుండడంతో బీతీ నెలకొంది. ఈ కార్యాలయం గ్రామానికి దూరంగా వెలసాడంతో ప్రహరీ గోడలు నిర్మించకపోగా రక్షణ కవచంలా రక్షణ ప్రహరీలు లేకపోయింది. ఏది ఏమైనా జిల్లా కలెక్టర్ కానీ, కళ్యాణ దుర్గం కూటమి ప్రభుత్వం శాసనసభ్యులు, అమిలినేని, సురేంద్రబాబు లు వెంటనే స్పందించి కుందుర్పి తాసిల్దార్ కార్యాలయానికి ప్రహరీ గోడ నిర్మించేలా ,నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.



## మట్టి వినాయకుడు
## నిమర్జనం పర్యావరణ హితం

**నంబుల పూలకుంట సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** మండల కేంద్రం అంబేద్కర్ కాలనీవాసులు మండల కేంద్రం ఎక్కడ కనిపించిన విధంగా మట్టి వినాయకుని ఏర్పాటు చేయడం జరిగింది. మన వంతు పర్యావరణ కాపాడాల ఉద్దేశంతో ఉమ్మడిగా మట్టిలో పుట్టిన విగ్రహం మట్టి నీరులోని కరిగిపోతుంది ఇది ప్రకృతి సహజ సిద్ధం మైన చక్రానికి ఏమాత్రం ఆటం కలిగించరాదని మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆలోచన వారిలోని కలిగింది మట్టి విగ్రహాన్ని ఏర్పాటు సంప్రదాయ పద్ధతి ప్రకారం పూజా కార్యక్రమం నిర్వహించి



ఈరోజు మట్టి వినాయకుని రైతన్న వాహనం ఎద్దుల బండ్ల మీద మట్టి వినాయకుడి కాలనీ నుండి నిమర్జనం వరకు వీడ్కోలు పలుకుతూ అంబేద్కర్ కాలనీవాసులు భారీ ఎత్తున కుటుంబ సమేతంగా గణేష్ మహారాజ్ కి జై అంటూ వినాదాలతో మారుమోగుతూ వీడ్కోలు పలకడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కాలనీవాసులు అంబేద్కర్ యూత్ వారు మండల ప్రజలు పాల్గొన్నారు.

## నేడు 250 కోట్ల రూపాయలతో మంచినీటి పైపులైను కు భూమి పూజ కార్యక్రమం



**- హాజరవుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**

**గుత్తి సెప్టెంబర్ 18 (మనం న్యూస్ ):** గుత్తి పట్టణంలోని గాంధీ సర్కిల్లో ఉన్న ఆర్ఎంబి బంగ్లా నందు నేడు 250 కోట్ల రూపాయలతో మంచినీటి పైపులైను మరియు ఇంటింటికి మంచినీటి కుళాయిలకు భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గుత్తి టిడిపి పట్టణ అధ్యక్షుడు ఎం.కె చౌదరి ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుమ్మనూరు జయరాం, వారి తనయుడు గుత్తి,పామిడి మండలం ఇంచార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ హాజరవుతున్నారు. ఈ సందర్భంగా ఎం.కె చౌదరి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి గుత్తి పట్టణం మరియు మండలంలో ఉన్న కూటమి నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు అలాగే ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా వారు అందరు తప్పకుండా హాజరు కావాల్సిందిగా కోరుచున్నామని ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు తెలియజేశారు.

# మన మాట వినేదెవరు?

**- హిందూపురం టిడిపికి కంచుకోట**
**- శాశ్వత అభివృద్ధి మాత్రం శూన్యం**
**మన మాట వినదెవరు - అడ్వకేట్ ఇందాద్ ఆవేదన**



**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 18.** టీడీపీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీకి చెందిన వారే ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం నియోజక వర్గానికి శాశ్వత అభివృద్ధి మాత్రం అందడం లేదని అడ్వకేట్ ఇందాద్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన హిందూపురం పట్టణం వాణిజ్య, వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి చెందేందుకు అనేక అవకాశాలు ఉన్నప్పటికీ, అందుకు అనుగుణంగా ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలు, మౌలిక వసతులు రావడం లేదని పేర్కొన్నారు.

హిందూపురం నుంచి కర్ణాటక రాజధాని బెంగళూరుకు సుమారు రెండున్నర గంటల్లో చేరుకునే అవకాశం ఉందని, అలాగే రాష్ట్ర రాజధాని అమరావతి మరియు తెలంగాణ రాజధాని హైదరాబాద్‌కు దాదాపు 6 గంటల పాటు ప్రయాణం చేయడానికి అవకాశం ఉంది.ఇంతటి భౌగోళిక, వాణిజ్య ప్రాధాన్యత ఉన్న హిందూపురం పట్టణానికి శాశ్వత అభివృద్ధి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

**అడిగాం.. కానీ దక్కలేదు**

హిందూపురానికి మెడికల్ కాలేజీ కావాలని గతంలో కోరినా మంజూరు కాలేదన్నారు. జిల్లా కేంద్రం కోసం డిమాండ్ చేసినా ఫలితం లేకపోయిందని తెలిపారు. అలాగే ఆర్డీవో కార్యాలయం, కోర్టు వంటి ప్రభుత్వ సంస్థలు హిందూపురానికి రావాలని కోరినా నెరవేరలేదన్నారు.ప్రస్తుతం జిల్లా కోర్టు కోసం హిందూపురం ప్రజలు డిమాండ్ చేస్తున్నారని, అయితే అది కూడా దక్కే పరిస్థితి కనిపించడం లేదని అన్నారు.

**జిల్లా పరిషత్ కేంద్రంపైనా ప్రశ్నలు**

ఇప్పుడు హిందూపురంలో జిల్లా పరిషత్ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతున్నామని ఇందాద్ తెలిపారు. అయితే ప్రస్తుతం అలాంటి ప్రతిపాదన లేదని చెబుతున్నప్పటికీ, దానిని పుట్టపర్తిలో ఏర్పాటు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అభిప్రాయం వ్యక్తం చేశారు.

"ఇవ్వరని తెలిసినా అడుగుతూనే ఉంటాను. ఇది నా కోసం కాదు.. హిందూపురం ప్రజల హక్కు కోసం." అని ఇందాద్ స్పష్టం చేశారు.

హిందూపురానికి రావాల్సిన ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలు, అభివృద్ధి అవకాశాలు ఒక్కొక్కటిగా దూరమవుతున్న విషయాన్ని భవిష్యత్ తరాలు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల గొంతుకగా ప్రశ్నించడం తన బాధ్యత అని, హిందూపురం ప్రజలు చైతన్యవంతులై తనతో కలిసి వస్తే హిందూపురం హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తానని అడ్వకేట్ ఇందాద్ తెలిపారు.

# గరిడి గణపతికి ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలు

**– కల్యాణోత్సవం -- ప్రత్యేక హోమాలు**
**-- నిత్యాన్న ప్రసాదాల పంపిణీ**



**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 18.** స్థానిక పట్టణంలోని రైల్వే రోడ్డులో ప్రతి ఏడాది వినాయక చవితి పండుగ సమయంలో పూజలకు నోచుకుంటున్న గరిడి గణపతికి ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలు జరుపుకుంటున్నారని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కంచి కామాక్షి, సాదుశెట్టి సంఘం ఆధ్వర్యంలో మొట్ట మొదటి సారిగా 1976 వ సంవత్సరంలో ఉత్సవ కమిటినీ ఏర్పాటు చేసి చిన్న గణేషుని విగ్రహాన్ని నెలకొల్పి కొలువుకు వుంచడం జరిగిందని అలా తొలి వార్షికోత్సవాన్ని పూర్తి చేశామని శుక్రవారం కమిటి సభ్యులు పేర్కొన్నారు. ఆ కమిటిలో స్వర్గీయ జె. ఈ వెంకటస్వామి, బ్యాంక్ శివకుమార్, రాజశేఖర్, సుధా, నర్సోజీరావు, టి రాజు, శేఖర్ చౌడప్ప, సాయి తదితరులు సభ్యులుగా వున్నామని శివకుమార్ పేర్కొన్నారు. 1981 లో ఐదవ ఏడాది పంచముఖి గణపతిని ఏర్పాటు చేసి పంచమ వార్షికోత్సవం హిందూపురం పట్టణ ప్రజల ద్వారా ఉత్సవాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అప్పటి నుండి ఇదే రైల్వే రోడ్డులో వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత ఏడాది భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని స్వర్ణోత్సవ వేడుకలలో భాగంగా పూజలు చేస్తున్నామన్నారు. వినాయక చవితి రోజులలో ప్రతి రోజు సాయంత్రం బుఱ్ఱ కథలు, కూచిపూడి నాట్యం, నాటికలు. ఆర్కెస్ట్రాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కమిటి సభ్యులు పేర్కొన్నారు. స్వర్ణోత్సవ ఉత్సవాల సందర్భంగా లోక రక్షణ కోసం కల్యాణోత్సవం, పాడి పంటలు సమృద్ధిగా పొందటానికి ,సమాజం సుభిక్షంగా ఉండటానికి హోమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం, సాయత్రం భక్తాదులకు అన్న ప్రసాదాల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇది ఇంతటితో ఆగకుండా పుర ప్రజల సహకారంతో యువత ముందుకు వచ్చి రాబోవు రోజుల్లో కూడా గరడి గణపతికి పూజలు కొనసాగిస్తున్నామని కమిటీ అధ్యక్షులు జె వి.వేణుగోపాల్, యువతకు ప్రాధాన్యతను ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రస్తుత కమిటీ అధ్యక్షుడు జే.ఎస్.అనిల్ కుమార్,జిబి మంజునాథ్ ,ప్లేట్ల వెంకటేశ్,రమేష్ బాబు, మారుతి ,వెంకీ, శంకర్ ,బాల, ఎన్.సి రాజు ,శ్యామ్ తదితర కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ నెల 20 న లడ్డు ప్రసాదం వేలం పాట వేసిన తర్వాత గరడి గణపతిని పట్టణ పుర వీధుల గుండా ఊరేగించి ఆఖరి క్షణంలో గుడ్డం కోనేరులో నిమజ్జనం చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.



## వైభవంగా గణపతి కల్యాణోత్సవం

**జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే పి ఏ లు వీరయ్య బాలాజీ హాజరు.**

**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 18.** హిందూపురం పట్టణం లేపాక్షి రోడ్డు డి.బి. కాలనీలో వెలసిన శ్రీ వల్లభ గణపతి ఆలయంలో నిర్వహించిన శ్రీ వల్లభ గణపతి కల్యాణోత్సవ మహోత్సవంలో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్,రైల్వే రోడ్డులో గరడి గణపతి పూజలలో స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య బాలాజీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అర్చకులు, నిర్వాహకులు జిల్లా కలెక్టర్ పూర్ణకుంభంతో సాదర స్వాగతం పలికారు. అలాగే గరడి గణపతి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య బాలాజీలకు శాలువాలతో సన్మానం చేసి ప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జె వి వేణు గోపాల్, గరడి గణపతి కమిటీ సభ్యులు జె.ఎస్.అనిల్ కుమార్, మంగేష్, బాచి, లక్ష్మీ ప్రసాద్, సుమంత్, మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున,హిందూపురం తహశీల్దార్ వెంకటేశు,ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కల్యాణోత్సవాన్ని తిలకించారు.

## హిందూపురానికి గొప్ప క్రీడా సంస్కృతి ఉంది

**క్రీడా వనరులను సద్వినియోగం చేసుకోవాలి – మచ్చా రామలింగారెడ్డి**



**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 18.** గ్రామీణ ప్రాంతాల్లోని వర్ధమాన క్రికెట్ ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించేందుకు రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) ఆధ్వర్యంలో 'రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్' ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ ఎంపిక పోటీలకు మొత్తం 86 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీటీ క్రికెట్ డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్ మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రికెట్ ప్రతిభను వెలికితీసి, వారికి మెరుగైన శిక్షణ అందించేందుకు ఆర్డీటీ కృషి చేస్తోందన్నారు.



అనంతపురంలో శిక్షణ శిబిరాలు, క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహిస్తూ క్రీడాకారుల నైపుణ్యాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. క్రీడాకారులు అందుబాటులో ఉన్న వసతులను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. హిందూపురానికి గొప్ప క్రీడా చరిత్ర ఉందని, గతంలో ఇక్కడ పలు అంతర్రాష్ట్ర క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించినట్లు హెచ్‌సీఏ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్. విద్యాసాగర్ తెలిపారు. 1961, 1989 సంవత్సరాల్లో జరిగిన మ్యాచ్‌ల్లో రాహుల్ ద్రవిడ్, ఆశిష్ కపూర్ వంటి ప్రముఖ ఆటగాళ్లు హిందూపురంలో ఆడారని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ఆర్డీటీ నిర్వహిస్తున్న టాలెంట్ హంట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌సీఏ కార్యదర్శి దీపక్, బీసీసీఐ అంపైర్ అన్సార్ ఖాన్, ఆర్డీటీ ఏపీసీ జయచంద్రారెడ్డి, సీనియర్ ఆటగాళ్లు బాబ్జీ, భాస్కర్, సెలెక్టర్లు సి. వెంకటేష్, యోగానంద, విజయ్ రాజు, ఆర్డీటీ కోఆర్డినేటర్ ప్రవీణ్, కోచ్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమైంది.

## మున్సిపల్ కార్యాలయానికి కంప్యూటర్ వితరణ



**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 18.** హిందూపురం మున్సిపల్ కార్యాలయానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అబూబకర్ శుక్రవారం కంప్యూటర్‌ను అందజేశారు. ఈ కంప్యూటర్‌ను మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, చంద్ర మోహన్, టిపివో అబ్దుల్ సత్తార్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పాలపాటి దిన్నె ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ రమాదేవి



**నల్లచెరువు, సెప్టెంబరు 18 మనం న్యూస్:** మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ పాలపాటి దిన్నె ఆంజనేయస్వామిని గవర్నర్ కోటాలో ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన డి. రమాదేవి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్సీ దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఎమ్మెల్సీ దంపతులను దుశ్శాలువాతో సత్కరించి, స్వామివారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆనంద్, ఉత్తన్న, రామంజి, శంకర, ఇంతి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల లైసెన్స్‌ల రెన్యువల్‌కు మరో రెండు రోజులే

**– గడువులోగా ప్రక్రియ పూర్తి చేసుకోవాలి..**
**ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఉమాదేవి**



**గుత్తి, సెప్టెంబర్ 18 ( మనం న్యూస్ )** మద్యం దుకాణాల లైసెన్స్‌ల రెన్యువల్‌కు మరో రెండు రోజుల గడువు మాత్రమే మిగిలి ఉందని, లైసెన్స్‌దారులు నిర్ణీత గడువులోగా రెన్యువల్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని గుత్తి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఉమాదేవి సూచించారు. 2026--27 సంవత్సరానికి సంబంధించి గుత్తి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మద్యం దుకాణాల లైసెన్స్‌దారులతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెన్యువల్‌కు సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తు విధానం, అవసరమైన పత్రాలు, ఫీజుల చెల్లింపులు, దరఖాస్తు సమర్పణ ప్రక్రియపై లైసెన్స్‌దారులకు అవగాహన కల్పించారు. ఏపీ ఎస్ బి సి ఎల్ పోర్టల్‌లో ప్రస్తుత లాగిన్ వివరాలతో ప్రవేశించి, రిటైలర్ రెన్యువల్ అప్లికేషన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిబంధనలు, అండర్‌టేకింగ్‌లను అంగీకరించి, సంబంధిత ప్రభుత్వ లెవీలు చెల్లించడంతోపాటు చలానా కాపీలను అప్‌లోడ్ చేయాలని తెలిపారు. అనంతరం అవసరమైన ఫారాలను పూర్తి చేసి, సంతకం చేసిన పత్రాలతో దరఖాస్తును సమర్పించాలని వివరించారు. రూ. 77.33 లక్షల రెన్యువల్ ఫీజులు గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని ఐదు మద్యం దుకాణాలకు 38 శాతం రెన్యువల్ ఫీజు కింద రూ. 22.99 లక్షలు, పామిడి మండలంలోని మూడు దుకాణాలకు రూ. 27.17 లక్షలు, యాడికి మండలంలోని నాలుగు దుకాణాలకు రూ. 27.17 లక్షలు చెల్లించాల్సి ఉందని సమావేశంలో వివరించారు. జనాభా శ్రేణి ఆధారంగా రెన్యువల్ ఫీజులు నిర్ణయించబడినట్లు తెలిపారు. రిజర్వ్డ్ కేటగిరీకి సంబంధించి రూ. 11.51 లక్షల రెన్యువల్ ఫీజు మొత్తాన్ని కూడా పేర్కొన్నారు. సెప్టెంబర్ 22 నుంచి తదుపరి ప్రక్రియఇప్పటికే రెన్యువల్ చేసుకోని మిగిలిన మద్యం దుకాణాలను సెప్టెంబర్ 22, 2026 నుంచి నోటిఫికేషన్ ద్వారా తదుపరి టెండర్ లేదా దరఖాస్తు ప్రక్రియలోకి తీసుకురానున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. రెన్యువల్‌కు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో లైసెన్స్‌దారులు ఎలాంటి ఆలస్యం చేయకుండా తమ దరఖాస్తులను పూర్తి చేయాలని ఇన్‌స్పెక్టర్ ఉమాదేవి స్పష్టం చేశారు. ప్రభుత్వం కల్పించిన రెన్యువల్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు



## వినాయకునికి ఘన వీడ్కోలు

**నార్పల:సెప్టెంబర్ 18మనం న్యూస్** మండల కేంద్రంలోని చైతన్య కాలనీ నందు కొలువైన వినాయకునికి శుక్రవారం రోజున ఘనంగా నిమజ్జనానికి తరలించారు. భక్తాదుల చేత విశేష పూజలందుకున్న విఘ్నేశ్వరుడు భక్తాదుల మధ్య నిమజ్జనానికి తరలి వెళ్లాడు. నిర్వాకులు,, సుబ్బు, శంకర, భాస్కర, పులి రాజు, నాగేంద్ర, వెంకట్ రాముడు, శ్రీనివాసులు లోకేష్, అఖిల్ భక్తాదులకు భోజన సదుపాయం కల్పించారు. వినాయక పర్వదినం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను వైభవోపేతంగా నిర్వహించారు. వినాయకుని బ్రహ్మోత్సవానికి భక్తాదులు భారీగా తరలివచ్చారు.



## శ్రీ నేతాజీ స్కూల్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం

**– చాక్లెట్ వినాయకుడు, లడ్డూ పంపిణీ,**
**అన్నదానంతో వేడుకలు**



**నార్పల:సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** శ్రీ నేతాజీ హై స్కూల్‌లో వినాయక చవితి వేడుకల్లో భాగంగా రూపొందించిన చాక్లెట్ వినాయకుడి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, సృజనాత్మకత, సేవాభావాన్ని విద్యార్థుల్లో పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ విగ్రహాన్ని రూపొందించారు. కార్యక్రమంలో భాగంగా వినాయకుడి లడ్డూ కార్యక్రమాన్ని నిర్వహించారు. కరస్పాండెంట్ శ్రీనివాసులు రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, ఉమాదేవి మేడమ్, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం లడ్డూను విద్యార్థులు, ఉపాధ్యాయులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఐక్యత, పంచుకునే మనస్తత్వం, దాతృత్వ భావనలను పెంపొందించారు. నిమజ్జనాన్ని పురస్కరించుకుని విద్యార్థులందరికీ అన్నదానం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చాక్లెట్ వినాయకుడి నుంచి సేకరించిన చాక్లెట్లను విద్యార్థులకు పంచిపెట్టి, వారు తమ తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా పంచుకునేలా చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, వారి కుటుంబాలకు కూడా శుభం కలగాలని ఆకాంక్షిస్తూ యాజమాన్యం విద్యార్థుల ద్వారా చాక్లెట్లను వారి ఇళ్లకు పంపించింది. "విద్య అంటే పుస్తక జ్ఞానం, మార్కులు మాత్రమే కాదు. ఇతరులకు సహాయం చేయడం, పంచుకోవడం, సమాజం పట్ల బాధ్యతగా ఉండటం కూడా విద్యలో భాగమే" అని పాఠశాల డైరెక్టర్ మిస్టర్ తేజోవంత రెడ్డి తెలిపారు. విద్యార్థులను సంస్కారం, సేవాభావం, నాయకత్వ లక్షణాలు, సామాజిక స్పృహ కలిగిన మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే పాఠశాల లక్ష్యమని యాజమాన్యం పేర్కొంది. కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభించింది.

# గురువు సేవలకు గౌరవం..ఉత్తమ బోధనకు గుర్తింపు..

ఉత్తమ ఉపాధ్యాయులకు గోరంట్ల మండల ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం




**గోరంట్ల, సెప్టెంబర్ 18 మనన్యూస్ :** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ బోధనా రంగంలో విశిష్ట సేవలు అందించిన గోరంట్ల మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు లభించాయి. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన జి. రామచంద్రప్ప, పి. రవీంద్ర రెడ్డి, ఎస్. తనూజ్ కుమార్, అనసూయమ్మ, వెంకటనరసప్ప, డి. ఈశ్వర్రెడ్డి, వై. హర్షవర్ధన్ రెడ్డి, రవీంద్రనాథ్లను మండల ఏపీటీఎఫ్ సభ్యుల ఆధ్వర్యంలో గోరంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ సభ్యులు సన్మాన గ్రహీతలకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. విద్యార్థులభవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, సమాజానికి ఉత్తమ పౌరులను అందించడంలో గురువుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పాఠ్య బోధనతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు,సామాజికబాధ్యతనుపెంపొందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని కొనియాడారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం ఆనందంగాఉందన్నారు.విద్యార్థులభవిష్యత్తే తమకుప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులోనూ మరింత అంకితభావంతో బోధనా సేవలు కొనసాగిస్తామని తెలిపారు. తమను సన్మానించిన ఏపీటీఎఫ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఆర్. చంద్ర, జిల్లా విద్యాశాఖ కార్యాలయ సహాయక కార్యక్రమ అధికారి జయరాం, మండల అధ్యక్షులుఈ. సుధాకర్రెడ్డి, ప్రధానకార్యదర్శి ఈ.నాగేంద్ర,గౌరవాధ్యక్షులుజి. రామచంద్రప్ప, ఎం.సూర్యనారాయణ రెడ్డి, కె.ఆదినారాయణ, వెంకటేష్, సుధాకర్, ఓబులేసు, ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్ప్రసాద్,జయసింహారావు తదితరులు పాల్గొన్నారు

# వివిధ శాఖలలో జరుగుతున్న అభివృద్ధి పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలి

▪ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు 2024 నుంచి జిల్లాకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి ▪ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, కలెక్టరేట్ సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ పెండింగ్ లేకుండా త్వరితగతిని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ వివిధ శాఖల అధికా రులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ నందు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నవంబర్– 2024, సంవత్సరం నుంచి ఇప్పటివరకు జిల్లాలోని వివిధ శాఖలకు మంజూరు చేసిన అభివృద్ధి పనులను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే నిధులు వెనక్కి వెళ్లే అవకాశం ఉందన్నారు. జిల్లాలో దాదాపు 24 శాఖలకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. సీఎం ఇచ్చిన అస్యూరెన్స్ పనులన్నీ పూర్తి చేయకపోతే మన జిల్లా అభివృద్ధిలో వెనుకబడే అవకాశం ఉందన్నారు. 24 శాఖల హెచ్ఓడీలు అభివృద్ధి పనుల నిర్వహణలో ఎటు వంటి సమస్యలున్నా తమ దృష్టికి తెచ్చి వెంటనే పరిష్కరించుకోవాలన్నారు.వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిరాయదుర్గంనియోజకవర్గంబొమ్మ నహాల్లో 30 లక్షలతో మంజూరు చేసిన హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ భవనం వెంటనే పూర్తి చేయడం జరిగిందని ఇలా ప్రతి శాఖ తమకు కేటాయించిన అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేయకుండా పూర్తి చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఓ గిరిధర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్ డి ఎ పిడి శైలజ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడిసాజిదాబేగం,జిల్లావిద్యాశాఖ అధికారి ఆయుబ్ హుస్సేన్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ శ్రీనివాసులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కోట్ల విలువైన వైద్యం.. ఒక్క రూపాయి ఖర్చు లేదు!

పుట్టపర్తి, బెంగళూరు సత్యసాయి ఆసుపత్రుల్లో గుండె నుంచి మెదడు వరకు.. వైద్య సేవలు ఉచితం

వైద్యానికి డబ్బు అడ్డంకి కాకూడదనే సంకల్పం.. సత్యసాయి ఆసుపత్రులు





**పుట్టపర్తి, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** వైద్యం అంటే భారీ ఖర్చులు.. ఆపరేషన్ అంటే లక్షలు, కోట్ల రూపాయల భారం అనే ఆలోచనకు భిన్నంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ శ్రీ సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయర్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రులు ప్రత్యేక గుర్తింపు పొందుతున్నాయి. పుట్టపర్తి ప్రశాంతిగ్రామం, బెంగళూరు వైట్ఫీల్డ్లోని సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో అర్హత ఉన్న రోగులకు సంప్రదింపులు, వైద్య పరీక్షలు, చికిత్స, శస్త్రచికిత్సలు, మందులు, ఆసుపత్రి సేవలు ఉచితంగా అందిస్తున్నట్లు ఆసుపత్రి అధికారిక సమాచారం పేర్కొంటోంది. ఆసు పత్రుల్లో బిల్లింగ్ కౌంటర్ కూడా లేదని వెల్లడించింది.పుట్టపర్తి ప్రశాంతిగ్రామంలోని ఆసుపత్రిని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 1991 నవంబర్ 22న ప్రారంభించారు. 300 పడకల సామర్థ్యంతో ఏర్పాటైన ఈ ఆసుపత్రిలో గుండె వైద్యం, గుండె శస్త్రచికిత్స, మూత్రపిండ సంబంధిత వైద్యం, నేత్ర వైద్యం, ఎముకల వైద్యం తదితర ప్రత్యేక వైద్య విభాగాలు ఉన్నాయి. అత్యాధునిక వైద్య సాంకేతికతతో సేవలను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నట్లు ఆసుపత్రి అధికారిక వెబ్సైట్ పేర్కొంటోంది.బెంగళూరు వైట్ఫీల్డ్లోని శ్రీ సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయర్ మెడికల్ సైన్సెస్ 2001లో ప్రారంభమైంది. 333 పడకల సామర్థ్యంతో ఉన్న ఈ ఆసుపత్రిలో గుండె వైద్యం, గుండె శస్త్రచికిత్స, న్యూరాలజీ, న్యూరోసర్జరీ తదితర ప్రత్యేక విభాగాల్లో వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ ఆసుపత్రిలోనూ వైద్య సేవలు పూర్తిగా ఉచితమని, కులం, మతం, ఆర్థిక స్థితి ఆధారంగా ఎలాంటి వివక్ష లేకుండా సేవలు అందించడమే లక్ష్యమని అధికారిక సమాచారం పేర్కొంటోంది.ప్రత్యేకంగా గుండె, మెదడు సంబంధిత క్లిష్టమైన వైద్య సమస్యలకు కూడా ఈ ఆసుపత్రులు సేవలు అందిస్తున్నాయి. వైట్ఫీల్డ్ ఆసుపత్రిలో గుండె వైద్యం, గుండె శస్త్రచికిత్స, న్యూరాలజీ, న్యూరోసర్జరీ విభాగాలు ప్రధానంగా పనిచేస్తున్నాయి.అయితే ఈ ఆసుపత్రుల్లో చికిత్స పొందాలనుకునే వారు ముందుగా సంబంధిత ఆసుపత్రిని సంప్రదించి నియామకం, అవసరమైన వైద్య నివేదికలు, గుర్తింపు పత్రాలు, చికిత్సకు సంబంధించిన విధివిధానాలను తెలుసుకోవాలని ఆసుపత్రి అధికారులు సూచిస్తున్నారు. పుట్టపర్తి ఆసుపత్రి అధికారిక సమాచారం ప్రకారం ముందస్తు నియామకం తీసుకున్న తర్వాతే చికిత్స కోసం రావాల్సి ఉంటుంది.డబ్బు చెల్లించే సామర్థ్యంతో సంబంధం లేకుండా నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమం దేశవ్యాప్తంగా అనేక మంది రోగులకు ఉపయోగకరంగా మారుతోంది

## తల్లిదండ్రుల ఎన్నికల ఓటర్ల జాబితా విడుదల



**కుందుర్పి , సెప్టెంబర్ 18, మనన్యూస్:** మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామ జిల్లా ఉన్నత పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం విద్యార్థుల వివరాలు మరియు తల్లిదండ్రుల వివరాలతో కూడిన ఓటర్ల జాబితాను పాఠశాల నోటీసు బోర్డు నందు ప్రకటించినట్లు ప్రధానోపాధ్యాయులు బి.సి.తిమ్మప్ప తెలిపారు.ఈ జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే తల్లిదండ్రులు తెలియజేయవచ్చని ఆయన సూచించారు.

# మృతుని కుటుంబానికి సీసీ హరి, నీరు గంటిచంద్ర ఆర్థిక సాయం

**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 18 మనన్యూస్ :** వినాయక చవితి నిమజ్జనం వేడుకలు సందర్భంగా మండల కేంద్రంలో గురువారం వినాయక నిమజ్జనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు ఎంత చెప్పినా వినకుండా డీజీలు సోమందేపల్లిలో మారుమోగాయి. సాయి నగర్ నివాసి బోయ శ్రీకాంత్ 30 డీజే శబ్దాలకు కుప్పకూలి మృతి చెందడం జరిగింది. సంఘటనపై ఆరా తీసిన మండల తోగ టవీర క్షత్రియ సంఘం అధ్యక్షులు మాస్టర్ వీవర్ సిసి హరి శుక్రవారం కుటుంబాన్ని బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ 10,000 ఆర్థిక సాయం అందజేశారు, అదేవిధంగా తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంటు కార్యవర్గ సభ్యులు నిరుగంటి చంద్రశేఖర్,పట్టణ అధ్యక్షులు వడ్డే సూరితో కలిసి కుటుంబాన్ని పరామర్శించి తనవంతు సాయంగా రూ పదివేలుఅందజేశారు.భవిష్యత్తులో ఆ కుటుంబానికిఏదైనాఆర్థికసహాయాన్ని తమవంతుగా అందజేస్తామని వారు పేర్కొన్నారు.

## మాజీ మంత్రి పల్లెకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



**ఓబులదేవరచెరువు సెప్టెంబర్ 18 మనం న్యూస్:** ఓబుల దేవర చెరువు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు అనంతపురంలోని పల్లె స్వగృహంలో శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ మంత్రికి పూలమాలలతో శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుద్దల ప్రవీణ గోపీనాథ్ రెడ్డి. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు బిదిలి ఓబులరెడ్డి. చెరువు జనార్దన్ రెడ్డి.చెరువుజయ వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్వచ్ఛతాహి సేవ పై అవగాహన

**నార్పల: సెప్టెంబర్ 18 మనం న్యూస్:** మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల విద్యార్థినులకు మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో పారిశుద్ధ్యం పైన అవగాహన కల్పించారు. మన పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో అందరూ బాధ్యతాయుతంగా ఉండాలని తెలిపారు. తడి చెత్త మరియు పొడి చెత్తను వేరు చేయాలని తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణంలోనే ఆరోగ్యంగా జీవించగలమని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, పాఠశాల ఎస్ఓ నిర్మల, మదన్, పరశురాం, నిరంజన్ పాల్గొన్నారు.

